

9వ పేజీలో..

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 25, ఫిబ్రవరి 2025 16 పేజీలు



# నేటితో.. ప్రచారానికి.. తెర





**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రంతో తెరపడనుంది. గత పక్షం రోజులుగా వివిధ పార్టీల, ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు నేటి సాయంత్రంతో ప్రచారము ముగుస్తున్నందున ప్రచారము మరింత ముమ్మరం చేశారు. ఈనెల 27న పోలింగ్ జరగనున్నందున అధికార యంత్రాంగం ఏర్పాటల్లో నిమగ్నమైంది. పోలింగ్కు అన్ని సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈనెల 27న ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిస్తారు. శాసనమండలి నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. ఈ మేరకు 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించారు. అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా 28 వేల బ్యాలెట్ పత్రాలు 18,998 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జంబో బాక్సులు వినియోగిస్తున్నారు. 19 మంది అభ్యర్థులు రంగంలో ఉన్న సంగతి తెలిసిందే. 12 జిల్లాల్లో 25,797 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 15,483 మంది మహిళలు 10,314 మంది ఉన్నారు. అధికారులు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. సమసాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేస్తున్నారు. నల్లగొండలో ఐదు, భద్రాద్రి కొత్తగూడెంలో నాలుగు, ములుగులో మూడు, హనుమకొండలో 8, వరంగల్లో ఆరు సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ఈ మేరకు ఎక్కువ మొత్తంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ ముగియగానే బ్యాలెట్

- 200 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 25,797 మంది ఓటర్లు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు
- బ్యాలెట్ పత్రాలు, బాక్సులు సిద్ధం
- ఫిర్యాదులకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్
- ప్రధాన అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ

2లో..

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా రెవిన్యూ అదన కలెక్టర్ జి.వీరారెడ్డి**

**భువనగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాబోవు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగు 10వ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జిల్లాలోని చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 266 పాఠశాలల నుండి 8,631 మంది విద్యార్థులు హాజరవుతారని , దానికి అనుగుణంగా 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ,పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు లేకుండా



2వ పేజీలో..

## నిబంధనలు ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**

48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 వ సెక్షన్ అమలు బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం. పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు,ఇతరులు ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి ఈ నెల 27న జరగనున్న వరంగల్ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 (మంగళవారం) సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 (గురువారం) సాయంత్రం 4.00 గంటల వరకు

2లో..

## నేటితో ప్రచారానికి తెర

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టెలు భద్రతకు ఆర్డిఓ స్థాయి పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణతో 12 స్ట్రాంగ్ రూములు సిద్ధం చేశారు. నల్లగొండ లోని ఆర్జాల బావి ప్రాంతంలో పౌర సరఫరాల గోదాంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మార్చి 3న ఓట్లను లెక్కించి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఫిర్యాదుల నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచారు. ఎవరైనా అభ్యర్థులు ప్రలోభాలకు గురి చేస్తే 1800 425 1442 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని సమాచారం ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు. ఈనెల 25 సాయంత్రం నాలుగు గంటలకు ప్రచారం ముగుస్తుంది. ప్రచారం సమయం ముగిసిన తర్వాత ఎవరైనా ప్రచారం చేస్తే ఎన్నికల ప్రవర్తన నియమాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఎన్నికల నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాట్స్ బృందాలు 182, ఎం సి సి 216 మంది, స్టాటికల్ విజిలెన్స్ సభ్యులు 182, జిల్లాకు ఒక మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ తోపాటు 12 బృందాలను ఏర్పాటు చేశారు. ప్రచారం ప్రకటన ఖర్చులు క్షేత్రస్థాయి ప్రత్యక్ష వీడియో చిత్రీకరణ ఈ బృందాలు పర్యవేక్షి స్తాయి. అధికారులు మాత్రం పోలింగ్ నిర్వహణలో నిమగ్నం అయ్యారు. ఇది ఇలా ఉండగా ప్రధాన అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ జరుగుతుంది. యుటిఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి పి ఆర్ టి యు అభ్యర్థిగా పింగళి శ్రీపాల్ రెడ్డి, అధికార కాంగ్రెస్ అంతర్గత ఆశీస్సులతో ఆ పార్టీ అధికార ప్రతినిధి గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఎస్ టి యు మద్దతు బీసీ వాదంతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, టి పి యు ఎస్ మద్దతుతో బిజెపి అధికార అభ్యర్థిగా పులి సర్వోత్తమ్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల నుండి సుందర్ రాజ్ యాదవ్ బీసీ నినాదంతో పోటీ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వీరి మధ్య ప్రధాన పోటు జరుగుతుందని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. హర్షవర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ అంతర్గతంగా మద్దతిస్తుంది. ఉపాధ్యాయ జేఏసీలోని మెజార్టీ సంఘాల మద్దతుతో హర్షవర్ధన్ రెడ్డి ప్రచారం చేపట్టారు. బీసీ నినాదంతో ప్రచారం చేపట్టిన పూల రవీందర్ కు మాజీ ఐఏఎస్ చిరంజీవి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి కి టి పి యు ఎస్ మద్దతిస్తుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ తో పాటు ఈటెల రాజేందర్ లక్ష్మణ్ సర్వోత్తమ్ రెడ్డి తరఫున ప్రచారం చేస్తున్నారు. ప్రధాన అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అభ్యర్థులు మాత్రం ప్రచారంలో ఎన్నో హామీలు ఇస్తున్నారు. సిపిఎస్ విధానం రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరింప చేస్తామని 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేస్తామని హామీ ఇస్తున్నారు. హెల్త్ కార్డులు జారీ చేపిస్తామని 2023 జూలై 1 నుండి మంచి ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సి అమలు చేసేలా చూస్తామని హామీ ఇస్తున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు పే స్కేలు ఇప్పిస్తామని మోడల్ గురుకుల ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తామన్నారు. 317 జీవో నష్ట నివారణకై కృషి చేస్తామన్నారు. మరెన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తూ అభ్యర్థులు చేస్తున్న ప్రచారానికి నేటి సాయంత్రంతో తెరపడుతుంది.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్‌లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని వెల్లడించారు. అలాగే మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం అమ్మకాలపై సేదం ఉంటుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహించే మార్చి 3 న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి ప్రకటన లో వెల్లడించారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిండచమే సంస్థ లక్ష్యం

**-సిబ్బంది కార్మికులు అరోగ్య పరీక్షలు**

**-అర్టీసి నల్లగొండ రీజియన్ మేనేజర్ జాన్‌రెడ్డి**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే అర్టీసి సంస్థ లక్ష్యమని నల్లగొండ అర్టీసి రీజియన్ మేనేజర్ కొణతం జాన్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ అర్టీసి డిపో పరిధిలో పవర్ డ్రైవర్ కండక్టర్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతుల్లో అయన హాజరై ప్రయాణికులతో ఎలా మెలగాలి తదితర అంశాలపైఅవగాహన కల్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటుఅర్టీసి సంస్థను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే నల్లగొండ రీజియన్‌పరిధిలో 136 ఈ బస్సులు(ఎలక్ట్రికల్) బస్సులు నడుస్తాయని తెలిపారు. నల్లగొండ జిల్లాకు 72 ఈ బస్సులు సూర్యాపేట జిల్లాకు 64 ఈ బస్సులుమంజూరయ్యాని తెలిపారు. నల్లగొండ, సూర్యాపేటలో అర్టీసి పరిధిలోని ఎలక్ట్రికల్ బస్‌చార్జింగ్ స్టేషన్లో ప్రారంభించిన వెంటనే నల్లగొండ, సూర్యాపేటజిల్లా కేంద్రాల నుండి వివిధ ప్రాంతాలకు ఈ బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది అర్టీసి సిబ్బంది కార్మికులకు అరోగ్య పరీక్షలునిర్వహిస్తు న్నామని, 13 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ కండక్టర్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒక సారి అరోగ్యం సంబంధించిన రిపోర్టు తెలుసుకొని మెడిసిన్ అందజేస్తారన్నారు. నల్లగొండ రీజియన్ పరిధిలో ఏడు డిపోలలో 1750మంది డ్రైవర్, కండక్టర్లుగ్యారేజ్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కోదాడ అర్టీసి డిపో నుండి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మట్టపల్లితదితర పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, అదే విధంగా మిర్యాలగూడ డిపో నుండి వాడపల్లి క్షేత్రశాల, సోమప్ప దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డి, సిఐ భారతిబాయి తదితరులుపాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

తాగునీరు , వైద్య సదుపాయం, కరెంటు సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇన్విజిలేటర్స్ పూర్తి అవగాహనతో కలిగేలా విద్యార్థుల ముందటనే ప్రశ్నపత్రాలను తెరిచి వారి యొక్క సంతకాలను సంబంధిత షీట్ లో సేకరించేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులు రాసిన ఆన్సర్ షీట్లు చాలా పగడ్బందీగా ప్యాక్ చేసి సంబంధిత పోస్ట్ ఆఫీసులో సమర్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే విద్యాశాఖ అధికారి లేదా జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఏ సి జి ఇ రఘురాం రెడ్డి, డీసీఇ బి సెక్రటరీ పాండు నాయక్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించిన అదర్శ పాఠశాల విద్యార్థులు

**- విద్యార్థినిలను అభినందించిన ప్రిన్సిపల్ ఎల్.రంజిత, అధ్యాపక బృందం**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



జపాన్ కరాటే అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ అదర్శ పాఠశాల విద్యార్థులుఅత్యంత ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.రంజిత తెలిపారు. సోమవారం అదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలోకరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అమె, పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూనల్లగొండలో ఈనెల 23న జపాన్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నల్లగొండ అధ్వర్యంలో షోటోఖాన్ తెలంగాణ స్టేట్ చాంపియన్షిప్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుండి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు సిహెచ్ జ్యోతిక, వర్షిని, ఎల్.అంజలిలు ప్రథమస్థానం సొందిబంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా స్వాతిక, భావన, అక్షయ, రితికలు ద్వితీయ-బహుమతి పొంది వెండి పతకాలు, సర్టిఫికెట్లుసాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని, విద్యార్థినిలు కరాటేలో చక్కని ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇచ్చినకరాటే మాస్టర్ బంటు రామారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: ఎమ్మెల్యే బిఎల్అర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మండలం అమనగల్లులో శ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి అలయంలో ఈనెల 26న నిర్వహించే మహాశివరాత్రి వేడుకల పోస్టర్‌ను మాజీ ఎంపిపి సలహాదారుడు పుట్టల కృపయ్య, శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటి చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లులతో కలిపి పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భక్తులందరికి సులభంగా దర్శనమయ్యేలా చూడాలని దేవాలయ కమిటికి సూచించారు. అనంతరం దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉదయం 5గంటల నుండి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు, స్వామి వారి విగ్రహాల ఊరేగింపు,క్రీడా పోటీలు, రాత్రి జాగారం సందర్భంగా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల నాయకులు పిల్లల సందీప్‌నాయుడు, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, జర్నలిస్టు మెరుగు భరత్ పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని అలవర్చుకోవాలి ఎమ్మెల్సీ కోటిరెడ్డి

***తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 24:***

మండల పరిధిలోని జాల్ తండా గిరిజనుల ఆహ్వానం మేరకు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా..... బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి, భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా....విచ్చేసిన ఎమ్మెల్సీ ని తండా గిరిజనులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మెగావత్ముని నాయక్ (ఆస్ట్రేలియా), తాజా మాజీ సర్పంచ్ స్వామి నాయక్, తండవాసులు మాజీ సర్పంచ్ పంతులు



నాయక్, స్వామి బావోజీ, చందంపేట మాజీ యం.పి.పి సుబ్బు నాయక్, రాములు నాయక్, జటావత్ శ్రావణ్ కుమార్ నాయక్, నరేష్ నాయక్, ప్రకాష్ నాయక్, డాక్టర్ నాగేష్, విజయ్ నాయక్, శ్రీను చావన్, జగన్ మోహన్ రెడ్డి, రాజేష్ నాయక్, అశోక్ పవర్(సి.ఐ), నిమా నాయక్, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

***హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:***



రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కంది కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన కందులను మార్కెట్ కు తీసుకువచ్చి మద్దతు ధర క్వింటాకు 7,550 పొందాలన్నారు. ప్రభుత్వం మార్కఫుడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఎఫ్ ఏ క్యూ నిబంధనలు అనుసారంగా కందిని తీసుకొని వచ్చి కొనుగోలు కేంద్రానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఫాక్స్ సీఈవో సత్యం, జానకిరాములు, వ్యవసాయ అధికారులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజవరానికి పల్లె వెలుగు బస్సులు నడపాలి

***తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి :***



మండల కేంద్రం నుంచి రాజవరం వరకు పల్లె వెలుగు బస్సులు నడపాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ,మాజీ సర్పంచ్ పోలెపల్లి సైదమ్మ ఆంజనేయులు అన్నారు. ఆ గ్రామ ప్రజలు ఆగ్రామంలో మహా శివరాత్రి రోజు జరిగే మల్లప్ప జాతరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈజాతరకు హైదరాబాద్ నుండి ,ఆంధ్రా నుంచి అలాగే వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని అన్నారు. ఈ జాతరకు నల్గొండ, మిర్యాలగూడ, డిపోల నుంచి బస్సులు నడపాలని అన్నారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నా , ప్రతి పల్లెకు పల్లె వెలుగు నడపలేక పోవడంతో గ్రామీణ మహిళలకు అందని ద్రాక్ష గా ఈ పథకం మారడం బాదాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్య దర్శి బుర్రి సైదయ్య ,యుటిఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాందుపాషా ,చుక్క రంగయ్య , పిట్టల శంకరయ్య, మేకల సైధయ్య, పార్వతమ్మ తదితరులు ఉన్నారు

## ఎం. పి. పి. ఎస్. కొత్తపల్లి లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

***హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:***



అనుముల మండలం లోని మండల ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి లో స్వపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యాధి కారులుగా, ఉపాధ్యాయులు వేషధారణలో అలరించారు. వారు ఒక్క రోజే ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో ఎలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారో తెలుసు కున్నారు. ఎం. ఎల్. ఏ గా చరణ్ తేజ్, జిల్లా విద్యాధికారి గా కోరెపాక సమంత , మండల విద్యాధికారి గా కడమంచి చరణ్ , కాంప్లెక్స్ హెడమాస్టర్ గా భరత్, హెడ్మాస్టర్ గా కె..కోమన వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జె.నిర్మల మాట్లాడుతూ మీరు భవిష్యత్తు లో మంచిగా చదువుకొని ఇలాంటి మంచి ఉన్నతమైన ఉద్యోగా లలో స్థిరపడాలని, కేవలం ఉద్యోగమే కాదు, సంఘ సేవ కూడా చేయడం అలవర్చుకోవాలని, క్రమశిక్షణ తో ఉన్నతంగా బతకాలని మిమ్ములను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ను కూడా మంచిగా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. మాధవి, బి. దివ్యలక్ష్మి, ఓ.సరిత తదితరులు పాలొన్నారు.

## నిడమనూర్ మండల నూతన మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

***నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి24***

నిడమనూరు మండల కేంద్రంలో మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో ఆదివారం సాయంత్రం లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో మున్నూరు కాపుల సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా వల్లభ పురం గ్రామానికి చెందిన కల కోటి. కొండల్ ను ఏ కాగ్రీవంగా ఎన్ను కున్నారు. ప్రధాన కార్యదర్శి గా బి. కే. పాడ్ గ్రామ నివాసి జల్ల పల్లి. బాలకోటి ని ఏక గ్రీవంగా ఎన్ను కున్నారు



మున్నూరు కాపు అధ్యక్షులు కలకోటి కొండల్ మాట్లాడుతూ సంఘం పటిష్టతకు, సంఘం లోని పేద వారికి, వికలాంగులకు, వృద్ధులకు సహాయ పడుతా నని అన్నారు.ఎన్ని క కు సహాక రించన మండల బాద్యులకు ధన్య వాదములు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బండారు సైదయ్య సహాయ కార్య దర్శి గామకడెం తిరు పతి రావు, ప్రచార కార్యదర్శి కొత్త పల్లి. యాదగిరి, కోశాధి కారి గా ఆవుల నరేందర్ గా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్ను కున్నారు.ఈ కార్య క్రమంలో మెరుగు మధు, సంకురి రాంబాబు నాయుడు, సురు గు శేఖర్, కంచి శ్రీను, అక్కి శ్రీను, ఇట్టే సూరయ్య, గుడిసె శంకర్, మోర శంకర్, కావేటి రాము, మండల మున్నూరు కాపు సంఘం కోఆడి నేటర్ బత్తుల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

***హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 24***



హాలియాలోని కేజీబీవీ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్య క్రమాన్ని సోమవారం సిడిపిఓ ఉదయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల, బాలిక విద్య ప్రాముఖ్యత, సంక్రమిత వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం కి హైదరాబాద్ నుండి గుడ్ యూనివర్స్ ఎన్జీవో నీలోఫర్, టీం, పాఠశాలలో ఉన్న 292 కిశోర బాలికలకు హెల్త్ ఎడ్యుకేషన్, పర్సనల్ హైజిన్, పోషకాహారము పైన అవగాహన కల్పించి ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు సానిటరీ రీ యూస్ ఫుల్ నాపకిన్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ మెడికల్ ఆఫీసర్, డిహెచ్ ఈడబ్ల్యూ రిబిక టీమ్, సఖి టీం, ప్రిన్సిపల్ హైమావతి, సిబ్బంది, అనుమల ప్రాజెక్టు సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

***దేవరకొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:***



లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కు ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా పదవి ఇచ్చి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రామ్ నాయక్ ప్రభుత్వాని కోరుతున్నట్లు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారన్నారు. గిరిజనుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

***పెద్దవూర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త***

ప్రాథమిక పాఠశాల వెల్మగూడెం లో సోమవారం నాడు విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించిన తీరును ప్రశంసించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయు లుగా ఒక్కరోజు మాత్రమే పాఠాలు బోధించడం వల్ల పాఠశాలలోను, తరగతి గదిలోను ఎన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతాయో మా విద్యార్థులు తెలుసుకోవడం జరిగిందని, ప్రార్థన, టైం టేబుల్, మధ్యాహ్న భోజనం, లైబ్రరీ పీరియడ్, ఆటల పిరియడ్ నిర్వహించడం, పాఠాలు బోధించేటప్పుడు శ్రద్ధగా వినాలనే ఆలోచన విద్యార్థుల్లో కలిగిందని, ఒక్కరోజు ఉపాధ్యాయులుగా గొప్ప అనుభూతిని అనుభవాన్ని పొందారని, భవిష్యత్తులో మా విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకొని నిజ జీవితంలో అధికారు లుగా ప్రజాప్రతినిధులుగా విజయం సాధించడానికి ఈ స్వయం పాలన దినోత్సవం ఉపకరిస్తుందని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయులు రహీం, నామిరెడ్డి ప్రశాంతి, ఉప్పునూతల వెంకయ్య గార్లు విద్యార్థులు పాఠాలు బోధించిన తీరును కొనియాడారు. ఈ స్వయం పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ గా ఆడెపు పల్లవి, డిఇఓ గా కమ్మాకుల ధరణి, డిప్యూటీ డి ఈ ఓ గా జిల్లబోయిన పూజ, ఎంఈఓ గా పుల్లె వైష్ణవి, హెడ్మాస్టర్ గా ఆడెపు స్ఫూర్తి వ్యవహరించారు. ఈ స్వయం పాలన దినోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన వారికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బిల్లుల చెల్లింపు హౌసింగ్ ఎండి విపి గౌతమ్

మునగాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకి నాలుగు విడతలలో ఐదు లక్షల రూపాయలను వారి అకౌంట్ నందు అందజేయటం జరుగుతుందని రాష్ట్ర హౌజింగ్ యండి వి పి గౌతమ్ అన్నారు. సోమవారం మునగాల మండలంలో ఇందిరమ్మ ఇండ్లకి పైలెట్ ప్రాజెక్ట్ కొరకు ఎంపికైన తాడ్వాయి గ్రామంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సంద ర్శించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 26 నాడు ప్రభుత్వం అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలు అమలు కొరకు ప్రతి మండలానికి ఒక్క గ్రామం ఎంపిక చేయటం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా మునగాల మండలంలో తాడ్వాయి గ్రామం ఎంపిక చేయటం జరిగిందని, ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 108 మంది లబి దారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు.పనులు మొదలు పెట్టిన గృహలను, ముగ్గులు పోసిన ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులలో నిర్మించాలని బేస్ మట్టం పూర్తి అయినా తర్వాత ఒక లక్ష, గోడలు నిర్మించిన ఒక లక్ష, స్లాబ్ పూర్తి అయిన తదుపరి 2 లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయినా తర్వాత మరో లక్ష ఇలా 4 విడుతలలో 5 లక్షల రూపాయలు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో వేయటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,హౌజింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ఆంజనేయులు, ,ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మండల పంచాయతీ అధికారిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా నియామకం

నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో మండల వాసులకు ప్రాధాన్యత కలి గించారు. నడిగూడెం కు చెందిన మొరిశెట్టి వెంకటరమణ రావు, బృందా వనపురం గ్రామానికి చెందిన రేపాల పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శిగా వల్లపురం గ్రామానికి చెందిన వంగవీటి లక్ష్మన్ నియమించి నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. సంఘ బలోపేతానికి ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి చేస్తామన్నారు. జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నూనె నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**అనంతగిరి ఫిబ్రవరి 24 ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల స్వామి,యలమంచమ్మ తల్లి జాతర మహోత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయన హాజ రయ్యారు.ఈ సందర్భంగా లింగమంతుల స్వామి,యలమంచమ్మ తల్లి నీ దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.దైవ సంకల్పం తో ఏ పని అయినా నిర్విఘ్నంగా నిర్వహించవచ్చునని స్వామి కృపతో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, డా ముత్తినేని కోటేశ్వరరావు,పెద్ద గొల్ల బుర్ర సైదులు,మండల కాంగ్రెస్ కోశాధికారి ఆకారపు నరేందర్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు,గుల్లపల్లి వెంకన్న,పిఎసిఎస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ,బుర్ర నరేష్,నాగరాజు వీరబాబు,నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అభ్యసన సామర్థ్యాలు పెంచాలి

నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

కలెక్టర్ ఆదేశానుసారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలిసి ఎఫ్ ఎల్ ఎన్, ఏ ఏ పి సి పనులు తదితర అంశాలపై రివ్యూ మీటింగ్ సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాజా ఉపేందర్ రావు మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచాలని వారికి నిర్వహించిన పరీక్షల ఆధారంగా వారి సామర్థ్యాలను యాప్ లో బేస్ లైన్, మిడ్ లైన్ వివరాల అప్లోడ్ పెండింగ్ ఉన్నవారు వెంటనే పూర్తి చేయాలని, ఏ ఏ పి సి వర్క్ కంప్లీట్ అయిన తర్వాత యాప్ లో ఫొటోస్ అప్లోడ్ చేయాలని సిసిఈ మార్కులు సైట్ లో అప్లోడ్ చేయాలని వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలియజేశారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గారు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య ఎం శ్రీనివాసరావు నర్సిరెడ్డి భాస్కర్ మల్లయ్య సిహెచ్ వెంకటేశ్వర్లు బి వెంకటేశ్వర్లు సిఆర్పిలు నందిగామ రామారావు, గురుస్వామి, గోవర్ధన్, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మెసెంజర్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

నడిగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:



నడిగూడెం మండల రత్నవరంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమా వేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పగిల ఉపేందర్ తెలిపారు.అధ్యక్షులుగా అమరబోయిన రమేష్, ఉపాధ్యక్షుల రాణి నర్సిరెడ్డి, కార్యదర్శిగా బుస రాజు కార్తీక్, సహాయ కార్యదర్శిగా పప్పుల అశోక్, కోశాధికారిగా కుంచం నాగేంద్రబాబు లను ఎన్నుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించేందుకు ఇప్పటినుంచి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ డే ను జయప్రదం చేయండి ఎంఈఓ వెంకటేశ్వర్లు

మునగాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సైన్స్ డే ని విజయవంతం చేయాలని ఎంఈఓ పి .వెంకటేశ్వర్లు అన్నారు. సైన్స్ డే సంబంధించిన గోడపత్రిక ను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం తెలంగాణ వ్యవస్థాపకులు గోళ్ళమూడి రమేష్ బాబుతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 25వ తేదీన మండల కేంద్రంలోని గంధం నర్సయ్య విజ్ఞాన ప్రాంగణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందునిర్వహించే ఈ సైన్స్ వేడుకలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలతో పాటు, పర్యావరణ పరిరక్షణతో గీసిన డ్రాయింగ్స్ ప్రదర్శన , సైన్స్ సాంస్కృతిక ప్రదర్శనలు, కళారూపాలు, విజ్ఞానాత్మక అంశాల డాన్స్ లు తదితర అంశాల్లో పాల్గొనే విద్యార్థులను వెంట తీసుకొని ప్రధానోపాధ్యాయులు,సైన్స్ ఉపాధ్య యులు కార్యక్రమ విజయవంతం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, జ్యోతి, అంజిరెడ్డి, విద్యా భవాని, నాగమణి, సాజిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసూతి సేవలు ఐపి సేవలు పెంచాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**మునగాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ప్రభుత్వ హాస్పిటల్ నందు సాధారణ ప్రసూతి ఐపి సేవలు పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కి వైద్య సేవల కొరకు వచ్చిన వారితో కలెక్టర్ మాట్లా డుతూ బిపి, షుగర్ లకి మందులు ఇస్తున్నారని తెలుసు కున్నారు, మంచిగా వైద్య సేవలు అందిస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. హాస్పిటల్ లో ఐపి సేవలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఫార్మసి స్టోర్ నందు ఉన్న మందులను, రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, మెడికల్ అధికారులు రవీందర్, పుష్పలత, స్టాఫ్ నర్స్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ

**నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా 75 మంది తెమడ నమూనాలను సేకరించారు.ఎక్స్ రె మిషన్ ద్వారా క్షయ వ్యాధిని గుర్తిస్తామని డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ హరినాద్, సూపర్ వైజర్ లు కృష్ణమూర్తి, వెంకట నరసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్స్ సైదులు, మహేష్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, నడిగూడెం, బృందావనపురం, చాకిరాల, రామాపురం గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం అవసరం

*...ఆలేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం అలమర్చుకోవాలని ఆలేరు తహసీల్దార్ ఎం. అంజిరెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణం లో పద్మావతి గార్డెన్ లో వి ఆర్ ఇంటర్ కళాశాల ఫేర్వెల్ డే ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కష్టపడి ఇష్టపడి చదివితేనే ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని, దేశభక్తులుగా మారాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్, కట్ట



శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పాలి రాజు, లెక్చరర్లు పరుశరాములు, మానస, భాస్కర్, మధు, వీరా చారీ, కరుణాకర్, సునంద, కృష్ణ, ఇందిరా, రమేష్, జ్యోతి, సింధు, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# సర్వోత్తం రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

*మోటకొండూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి పులి సర్వోత్తమ్ రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పడమటి జగన్ మోహన్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటకు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా మీకు అండగా ఉంటాడని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, చిర్ర రవీందర్ ,పల్లా జితేందర్ రెడ్డి, బైరపాక స్వామి , బీజేవైఎం మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్, గంగరాజు నవీన్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన ఏది..?

## చుట్టపు చూపుగా పంచాయతీ కార్యదర్శుల తీరు

## అధికారుల పర్యవేక్షణ లోపమే నిదర్శనం

*పాలకవీడు: ఫిబ్రవరి 24 , ప్రభాతవార్త:*

ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలందించాల్సిన పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించక పోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఉదయం వచ్చి మధ్యాహ్నానికే గ్రామంలో కనిపించకుండా వెళ్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం ఆదాబ్ విజిట్ చేయగా మధ్యాహ్నానికే గ్రామపంచాయతీలకు తాళాలు వేసి కనబడడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫీల్డ్ పేరుతో విధులకు డుమ్మా: పాలకవీడు మండలంలోని గ్రామపంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ విజిట్ పేరుతో విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీలపై మండల స్థాయి, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంమే ఇందుకు నిదర్శనమని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు గ్రామపంచాయతీ లపై పర్యవేక్షణ సాగించి కార్యదర్శులు సమయపాలన పాటించడంతోపాటు పూర్తి స్థాయిలో విధులకు హాజరై గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించేలా చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరుతున్నారు. సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తీసుకుంటాం: గ్రామపంచాయతీ కార్యదర్శులు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసు కుంటా మన్నారు. తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి.

# దేవాలయానికి విరాళం అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

*నూతనకల్.. ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.*

.మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారల దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి 50,116 రూపాయలను సోమవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చిర్ర విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఇమ్మడి జయకుమార్, సైరెడ్డి శంబారెడ్డి, ఇమ్మడి విజయకుమార్, తీగల ప్రీతం రెడ్డి, పేర్ల గంగరాజు, పాశం శ్రీనివాస్ రెడ్డి, దేశగాని మల్లయ్య, పాల్వాయి పరుశరాములు, మారోజు సదానంద చారి, పాలవరపు కృష్ణమూర్తి, చిలువేరు శివ, తీపి రెడ్డి లింగారెడ్డి, తీపి రెడ్డి దిలీప్ రెడ్డి, ఆకుల గణేష్, మారగాని వెంకటయ్య, పాశం కలమ్మ, శనిగల శైలజ, మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్ గౌడ్, నకిరేకంటి వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డమోని చంద్రం ఆశయ సాధనకి కృషి చేయాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ పార్టీకి దొడ్డమోని చంద్రం యాదవ్ మరణం తీరని లోటు అని ఆ లోటు తీర్చే కార్యకర్త మళ్ళీ దొరకడం చాలా కష్టమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలో దొడ్డమోని చంద్రం యాదవ్ సంస్కరణ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ యాదవ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రం యాదవ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన సహకారాన్ని పార్టీకి అందించారని 2014 -2019 ఎన్నికలలో తన సేవను పార్టీ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని, అతను మరణించాక ఒక లోటు పూర్తిగా కనిపిస్తుందని వారి యొక్క కుటుంబానికి ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని దీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి, సారా సరస్వతి బాలయ్య గౌడ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు అయోధ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, నాయకులు రావుల శేఖర్ రెడ్డి, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ,సీతా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలు చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, నాయకులు కందడి సుధాకర్ రెడ్డి, ముత్యాల మైపాల్ రెడ్డి , పగిళ్ల సుధాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి ,బత్తుల శ్రీశైలం గౌడ్, సామల మల్లారెడ్డి, పగిళ్ల రాంరెడ్డి ,కట్ట భవాని శేఖర్ రెడ్డి, యువ నాయకులు చింతకింది కిరణ్, వేముల సుమన్ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.




# పద్మశాలీల సత్తా చాటాలే

## రాష్ట్ర అధ్యక్షులు మురళి

*ఆలేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



పద్మశాలీల హక్కుల కోసం, చేనేత కార్మికుల సమస్యల కోసం 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ, ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కమలమ్మ జనార్ధన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పద్మశాలీల సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయరంగంలో పద్మశాలీలు రాణించాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎదిగినప్పుడే పద్మశాలీల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు రైతులకు కేటాయించినప్పుడు, చేనేత కార్మికులను కూడా బడ్జెట్ కేటాయించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. మార్చి 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే తెలంగాణ పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, బింగి వైకుంతం, ఈడేం శ్రీనివాస్, నగేష్ ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం నాయకులు పాశికంటి శ్రీనివాస్, చిక్క శ్రవణ్ కుమార్, బింగి నర్సింహులు, సామల సత్య ఋషి, అంకం రాజు, బడుగు జహంగీర్ చింతకింది ప్రకాష్ , బేతి శ్రీనివాస్, గట్టు రాజు, మెరుగు శ్రీధర్, రచ్చ హన్మంతు, వెంకటాచలం, మార్కండేయ, అనిత, అమృతం నర్సింహులు, మల్లేష్, వెంకటేష్, సిద్దులు తదితర పద్మశాలి సంఘ నాయకులు, చేనేత కార్మిక సంఘ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణం ఆపాలని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కు వినతి

*మోటకొండూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మాటూరు, అమ్మనబోలు రోడ్డు వెంట నిర్మాణం చేపడుతున్న చర్చి నిర్మాణం ఆపాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు య్నెల్లల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జై హనుమాన్ రెడ్డి జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి పీసరి తిరుమల్ రెడ్డి చిర్ర రవీందర్ గారు పల్ల జితేందర్ రెడ్డి యువ మోర్చా మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మన ఇసుక మన వాహనం సద్వినియోగం చేసుకోవాలి

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని మన ఇసుక మన వాహనం ను తాటిపాముల మరియు నందాపురం రిచ్ లను ఉపయోగించుకోవాలని తాసిల్దార్ బి హరి ప్రసాద్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. సాండ్ టాక్సీ లో బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు తిరుమలగిరి మండలం తాటిపాముల మరియు మున్సిపాలిటీ నందపురం అనంతరం నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడును. ఆయన తెలిపారు.

# చెరువులు నింపేందుకు ఎమ్మెల్యే చొరవ చూపాలి

..అక్షరం ఎన్జీవో అధ్యక్షులు కోడి రాములు

*మునుగోడు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని చెరువులను నింపేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవ చూపాలని అక్షరం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు కోడి రాములు విజ్ఞప్తి చేశారు.సోమవారం మునుగోడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల నల్లగొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల చెరువులను నింపేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఇందులో భాగంగానే నల్లగొండ మండలంలోని పలు చెరువులను నింపుతున్నారని తెలిపారు. చిట్యాల మండలం ఎలికట్టె మీదుగా కిష్టాపురం వరకు ప్రధాన కాలువ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రాజెక్టు నీటితో చెరువులు నింపాలని కోరారు.కిష్టాపురం చెరువునుండి ఇప్పర్తి ,తాళ్ల వెల్లంల,మునుగోడు పెద్ద చెరువుతోపాటు పులిపలుపుల,గూడపూర్ చెరువులను గొలుసుకట్టు విధానం ద్వారా నింపే అవకాశం ఉంటుందన్నారు. చెరువులు నింపడంవల్ల భూగర్భజలాలు పెరగడంతో బోర్ల ద్వారా సాగు చేసే రైతులకు మేలు కలుగుతుందని అన్నారు.ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల రైతులు తమ పొలాలకు నీళ్ల ట్యాంకర్ల ద్వారా పంటలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే విద్య,వైద్యం,రవాణా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగానే సాగునీటి విషయంపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటిన సన్‌షైన్ విద్యార్థులు

*చండూరు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:*




నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన షోటోఖాన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి వారియర్ కప్ ఆఫ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో స్థానిక సన్‌షైన్ పాఠశాలకు చెందిన ఫిదియాన్,సౌద్,మాల్విక్ అత్యుత్తమ ప్రతిభాపాటవాలను కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఫిథియాన్ రెండవ బహుమతి, సౌద్, మాల్విక్ సంయుక్తంగా మూడో బహుమతిని గెలుపొందారు.ఈ సందర్భంగా పాఠశాల ̆కరస్పాండెంట్ కోడి వెంకన్న వారిని అభినందిస్తూ సన్‌షైన్ విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో కూడా అగ్రస్థానంలో రాణిస్తారనడానికి ఈ కరాటే పోటీలు నిదర్శన మన్నారు. అదేవిదంగా కరాటే ఆత్మరక్షణలో భాగం మాత్రమే కాదంటూ మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తూ భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించేందుకు సహాయపడుతుందన్నారు.ఈ కరాటే పోటీల్లో తెలంగాణ రాష్ట్రంనుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నప్పటికీ క్రమశిక్షణ,చురకుదనం క్రీడా స్ఫూర్తిని ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన సన్‌షైన్ విద్యార్థులను బహుమతులు వరించాయని,అదేవిదంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండటంద్వారా ఉన్నత లక్ష్యాలను చేరు కోవచ్చన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ రవిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపల్ రవికాంత్, ప్రవీణ్, లతీఫ్‌పాషా,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉచిత ట్యూషన్ పాయింట్ వద్ద టాయిలెట్స్ నిర్మాణం

*మర్రిగూడ,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండలంలోని ఖుదాభక్షిపల్లి గ్రామంలో పాత గ్రామపంచాయతీ ఆవరణలో గత ఆరు సంవత్సరాలనుండి 1వ తరగతినుండి 10వ తరగతి వరకు ఉచిత ట్యూషన్‌ను బొమ్మరగోని కుమార్,లింగస్వామి,మనిషా,శిరీషలు ఎలాంటి ఫీజు తీసుకోకుండా నిర్వహిస్తున్నారు.కాగా ట్యూషన్ పాయింట్‌కు వచ్చే విద్యార్థులకు టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు.విషయాన్ని తెలుసుకున్న మైలారపు గిరీష్ వారి స్నేహితులు నీల వెంకటేష్,బొడ్డు గోవర్ధన్,పిట్టల మహేందర్,హరిప్రసాద్,లింగస్వామి,(కెబిపి బెస్ట్ స్టడీస్) కలిసి సోమవారం విద్యార్థుల సౌకర్యార్థ్యం టాయిలెట్స్ నిర్మించారు.ఈ కార్యక్రమంలో కాసుల హరిప్రసాద్,మిద్ద లింగస్వామి, శివలింగం,శివ, నాగరాజు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.9

## పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

*డిండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజక వర్గం ఎం.ఎల్.సిగా టిపి యుఎస్ ఉపాధ్యాయ సంఘం బలపర్చిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని డిండి మండల పరిధిలోని ప్రభుత్వ కళాశాల, డిండి, తవక్లపూర్, రామంతాపూర్, చెరుకుపల్లి, గౌరారం, కామేపల్లి ఉన్నత పాఠశాలలో గల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించి పులి సరోత్తంరెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటి. కృష్ణ, బి జె పి మండల ప్రధాన కార్యదర్శి సింకారు సైదా, బిజెపి మండల కార్యదర్శి ఉప్పునూతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు సిద్ధం కావాలి

ఎస్.ఎల్.బి.సి సంఘటన దురద్రుష్టకరం...

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి




**డిండి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలలో పోటీచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం డిండి సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్ బిసి సంఘటన దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టినప్పటికి విలువలేని విధంగా ప్రమాదం జరగడం ఊహించలేని పరిణామమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయా లన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే పక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, హనుమాండ్ల కేశవులు, నూనె వెంకటేశ్వర్లు, గోరటి వెంకటయ్య, ఎలిమినేటి హుస్సేన్, సోమిడి శ్రీనయ్య, నాయకులు ఎనమల్ల నవీన్, సురిగి వినయ్, శాఖ కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,చక్రి, శ్రీను, గోవర్ధన్, శంకర్, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

## మాద రాజశేఖర్ గౌడ్ మృతికి పలువురి ఘన నివాళులు

**కట్టంగూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన మాద రాజశేఖర్ గౌడ్ మృతి చెందడంతో ఆయన మృత దేహానికి కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాద యాదిగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల అంజయ్య, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజారత్నం, పోగుల చంద్రయ్యగౌడ్ , రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్నగౌడ్, గోశిక అంజన్ కుమార్, గుండు శేఖర్ గౌడ్, మాద సైదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నేత డాక్టర్ దూదిమెట్ల సంతాపం...

మాద రాజశేఖర్ గౌడ్ మరణించగా వారి పార్థివదేహానికి రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పూల మాలలు వేసి నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో డిబిఆర్ పౌండేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి,





టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఎసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు, మేకల రమేష్, మాజీ ఉపసర్పంచ్ జాల అంజనేయులు, మేడబోయిన అంజయ్య తదితరులు ఉన్నారు.

## పంచాయతీ అధికారుల సంఘం మండల అధ్యక్షురాలిగా జయసుధ

*కట్టంగూర్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త*

కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.జ్ఞాన ప్రకాష్ రావు అధ్యక్షతన ఇన్చార్జ్ ఎంపీఓ చింతమల్ల చలపతి రిటర్నింగ్ అధికారిగా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కట్టంగూరు మండల నూతన అధ్యక్షురాలుగా మండలంలోని పామన్గుండ్ల పంచాయతీ కార్యదర్శి తెలుసూరి జయసుధని, ప్రధాన కార్యదర్శిగా మన్నెం వెంకటేశ్వర్లుని, కోశాధికారిగా టి.సాయి కృష్ణ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కట్టేబోయిన పెద్దయ్యయాదవ్, ఈ.సరస్వతి, సిగ శీను, వడ్లకొండ అశోక్ గౌడ్, సురేష్ ,శ్రీకాంత్ రెడ్డి వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు నూతన అధ్యక్షురాలు జయసుధని శాలువాలతో సన్మానించి, అభినందించారు.

# చెరువుగట్టు అభివృద్ధికి తోడ్పడుతా చామల

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 24



తెలంగాణ సేవి క్షేత్రంగా విరాజిల్లుతున్న చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం దేవస్థానంలో సోమవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి స్వామి వారి వేదాశిస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా



డుతూ చెరువుగట్టు క్షేత్రంలో స్వామివారి దర్శించగలరు తనకు ఎంతో ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగిందని, ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సాగర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి పాశం శ్రీనివాస్ రెడ్డి, రేగట్టినవీన్ రెడ్డి ఐతరాజు యాదయ్య నేతగాని కృష్ణ షర్టు సత్తయ్య పుల్లెంల అచ్చాలు గడుసు శశిధర్ రెడ్డి, దూది పెట్ల స్రవంతి వెంకన్న నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హనుమాన్ పతాక ఆవిష్కరణ

మునగాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర శ్రీ గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవము సందర్భంగా సోమవారం మొదటిరోజు దేవరం .వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. పాశం. భద్రాచలం హనుమాన్ పతాక ఆవిష్కరణ చేసి 47వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ అధ్యక్షుడుఇనుగుర్తి .వీరాచారి మాట్లాడుతూ 26వ తారీకు బుధవారం రాత్రి 9 గంటల 30 నిమిషాలకు శ్రీ జగత్ జనని గోవిందామ పరమ పవిత్ర మూర్తి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి కళ్యాణ మహోత్సవం , 27న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శుభ కార్యమును భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధానార్చకులు బాణాల లక్ష్మణ చార్యులు , అనంతోజు సుభాష్ చంద్రబోస్, ముత్యాల కృష్ణ, వేలాది వెంకటప్ప చారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎలక ప్రతాపరెడ్డి, ముత్యాల మంగమ్మ, సంధ్య, గోవిందమ్మ, సుజాత, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

కోదాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఫిబ్రవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వ కారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, హనుమారెడ్డి, విద్యాసాగర్, ,పొట్ట జగన్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, వరప్రసాద్, భ్రమరాంబ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల నరేష్, జనపాల చిన్నముత్తమ్మ, మర్రి రాములమ్మ, అంతటి చంద్రయ్య, దోటి మల్లమ్మ, బిస్మిల్లాభీ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సోమవారం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పాకాల నరేష్ కుటుంబానికి రూ.20వేలు, జనపాల చిన్నముత్తమ్మ, మర్రి రాములమ్మ, అంతటి చంద్రయ్య, దోటి మల్లమ్మ, బిస్మిల్లాభీ కుటుంబాలకు రూ. 10వేలు చొప్పున పంపించిన రూ.70వేలు ఆర్థిక సాయాన్ని ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్ట్ సభ్యులు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జానార్ధన్, నాయకులు జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, మర్రి రమేష్, నడింపల్లి గోపాల్, వెలిమినేటి హరిప్రసాద్, మేడబోయిన శ్రీను, ఉయ్యాల నరేష్, నడింపల్లి నర్సింహా, అనంతుల శంకర్, మందుగుల కుమార్, జనపాల జానయ్య, కోరబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మహిళా న్యాయ సదస్సు కు హాజరైన గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాత వార్త ఫిబ్రవరి 24



సోమవారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ లక్ష్య సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు అధ్యక్షతన జరిగిన మహిళా న్యాయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లంబా తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి హాజరైన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రూ.30 వేలు అందజేసిన మిత్రులు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో తోటి స్నేహితులు కలత చెందారు. శోకసంద్రంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేపూరి బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పలువురు స్నేహితులు సోమవారం బాబురావు నివాసానికి వెళ్లి ఆయన భార్య, కూతురిని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న మిత్రుడి కుటుంబానికి రూ.30వేలు నగదు అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, పురుషోత్తం, వెంకటేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ల పై కేసు నమోదు

హుజూర్నగర్ రూరల్, ఫిబ్రవరి, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. ఎస్ఐ వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామ శివారులోని వేములూరి వాగు నుండి ఇసుకను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పెట్రోలింగ్ లో ఉన్న బ్లూ కోట్ సిబ్బంది కి ఎస్ఐ సమాచారం ఇచ్చారు. దీంతోబ్లూ కోట్ సిబ్బంది అమరవరం గ్రామ శివారులో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ల ను పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు. వాహనాల డ్రైవర్ లు బొడ్డు వెంకటేశ్వర్లు, గుగులోతు సైదులు, గొల్లగోపు శ్రీను లతో పాటు ట్రాక్టర్ ల యజమానులు, ఇసుక అక్రమ రవాణాకు సహకరించిన వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 24**
సోమవారం అయన తన చాంబర్లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నా యని ఆయన తెలిపారు. ఇంటర్మీ డియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరగ నున్నాయి. నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 28722 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 18666 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ కేంద్రాలు,3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు . ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టిఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్లను పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్ ,పదవ తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్ కాపీ ,మాల్ ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ఫోన్ అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, విద్యు త్ ,మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, సమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మోడల్ ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

### రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్

ఫోటో. పరిశీలిస్తున్న అధికారులు (03)



**నడిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇంటినిర్మాణాలను అన్ని మండల కేంద్రాలలో సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయాలని రాష్ట్ర హౌసింగ్ బోర్డు మేనేజ్మెంట్ డైరెక్టర్ గౌతం అన్నారు. నడిగూడెం మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్,జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ సోమవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలు పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని వారు అధికారులు కోరారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇంది రమ్మ ఇల్లు బెడ్రూమ్, హాల్, కిచెన్, టాయిలెట్స్ నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి మోడల్ హౌస్ వివరాలను వారికి వివరంగా తెలిపారు.మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ వివరాలను లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని,ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తవుతాయని వారికి అవగాహన కల్పించాలని కోరారు.దీంతోపాటు నిర్మాణాలు చేస్తున్న తాపీ మేస్త్రీలకు శిక్షణలు ఇచ్చి నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ నడిగూడెం మండల కేంద్రాల్లో తాపీ మేస్త్రులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రత్యేకతలను, నిర్మాణాలకు అవ సరమయ్యే బిల్డింగ్ మెటీరియల్ సరఫరా చేసే వ్యాపారస్తులతో చర్చించి తక్కువ ధరలతో సప్లై చేసే విధంగా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ అధికారులను కోరారు. 5 లక్షల రూపాయలకు మించకుండా పనులు పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్,ఆర్డీవో సూర్యనారాయణ, తహ శీల్దార్ సరిత, వర్క్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్లా, ఎంపీడీవో దాసరి సంజీవయ్య, హౌసింగ్ ఏఈ జె మూర్తి,ఎంపీఓ విజయ్ కుమారి, సూపరిండెంట్ సయ్యద్ ఇమామ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్, ఇందిరమ్మ మోడల్ఇంటి నిర్మాణ మేస్త్రి ఎండి అఫ్జల్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన

### కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు

**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 24** యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రు యువ కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 5 న ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ నల్లగొండ లో నిర్వహించడం జరుగుతుందని తెలియ జేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్లు, వక్తలు మరియు సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్కు మొదటి ద్వితీయ తృతీయ నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు ఉంటాయని తెలిపారు. పెయింటింగ్, వ్యాస రచన, మొబైల్ ఫోటోగ్రఫీ , డిక్లమేషన్(వక్తృత్వ), కల్చరల్ ఫెస్టివల్ గ్రూప్ ఈవెంట్స్, సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా మరియు 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, యం కె నాయక్, డాక్టర్ జి. అమరావతి, డాక్టర్ కె. శ్రీనివాస్, డాక్టర్ అరవింద, డాక్టర్ కె. సాలయ్య, డాక్టర్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 24** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులను సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా, మండల ,గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, దానివల్ల ఫిర్యాదు దారులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ముఖ్యంగా వెంటనే పరిష్కారం అయ్యే వాటికి తక్షణ పరిష్కారం చూపించాలని, పై స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఇదే విధంగా మండల ,గ్రామ స్థాయిలో సైతం ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం చేసినట్లయితే జిల్లాలోని పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం (67 )మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ కు, జిల్లా అధికారులకు సమర్పించారు. ఈ సోమవారం వ్యక్తిగత అంశాలు, రెవెన్యూ ,భూములకు సంబంధించిన అంశాలకు సంబం ధించిన వాటిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్... జె. శ్రీనివాస్.



**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి24** నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామపంచాయతీలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలకు నైట్ హార్ట్ గా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసినారు. పాఠశాలలో ఉన్న రికార్డులను పరిశీలించినారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము, అందించాలని తెలిపారు. ఆయన వెంట పిడి రాజకుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ ఐ లు రాజిరెడ్డి, కృష్ణ, కంప్యూటర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందచేత

**చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మున్సిపాలిటీ లోని రెండవ వార్డ్ అయూబ్ నగర్ కు చెందిన కుల్సున్ బి కూతురు వివాహానికి బిఆర్ఎస్ నాయకుడు రెండవ వార్డ్ ఇంచార్జ్ కోనేటి ఎల్లయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జిట్ట బొందయ్య, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన :కలెక్టర్

*బొమ్మలరామారం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :*

కష్టపడి చదివితే మంచి ర్యాంకులు వస్తాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు అన్నారు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా బోమ్మలరామం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్ నెంబర్.126 లో గల ఎంఎల్సీ ఎలక్షన్ ఏర్పాట్లను పరిశీలించారు జిల్లా కలెక్టర్ హనుమంత రావు అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుతున్నారు అని ఆరా తీశారు.ఉదయం 5 గంటలకు నిద్ర లేచి చదువుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు దగ్గరకు వస్తున్నందున రోజు కష్టపడి చదివితే మంచి మార్కులు వస్తాయని కష్టపడి చదవాలని ఆయన అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## టెన్త్ పరీక్షలకు 67 కేంద్రాలుఇంటర్ పరీక్షలకు 32 కేంద్రాలు

### అదనపు కలెక్టర్ పి రాంబాబు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 16,947 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలకు 11,912 మంది విద్యార్థులకు గాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు



తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో , డీఐఈఓ వి.బాను నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, డిఎంహెచ్వో కోటాచలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీపర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం) నందు ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు -2025



అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అదేవిధంగా సాయంకాలం నిత్యపారాయణములతో పాటు హవనములు, మూలమంత్ర జపములు, మహామంత్రపుష్ప పఠనం, లఘుపూర్ణాహుతి, ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమాలను



యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం నిత్య హవనము, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు వివిధ పారాయణములు, పారాయణీకులు గావించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# అనర్హులకు గృహాలు మంజూరు చేయవద్దు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



అనర్హులకి ఇళ్ళు మంజూరు చేయరాదని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి మాట్లాడుతూ ప్రభుత్వం పేదవారికి ఇళ్ళు నిర్మించటం కోసం గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయటం జరిగిందని ఒక్క అనర్హునికి ఇల్లు మంజూరు చేయకూడదు అని అన్నారు.గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులు మరలా క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఎవరైనా అనర్హులుంటే గుర్తించి తిరస్కరించాలని తెలిపారు. ..ఇందిరమ్మ ఇండ్ల వివరాలు మొబైల్ లో నమోదు చేయటం లో సూర్యాపేట జిల్లా రాష్ట్రము లోనే రెండవ స్థానం లో ఉన్నదని తెలిపారు. గ్రామసభలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించేటప్పుడు పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటిని ఫోటో క్యాప్చర్ చేయటం జరిగిందని, ఆ స్థలంలో మాత్రమే ఇల్లు కడితే మాత్రమె మొబైల్ ఆప్ తీసుకుంటుందని ఒకవేళ అప్పుడు వేరే చోట ఫోటో క్యాప్చర్ చేస్తే పై అధికారుల కి తెలియపరిస్తే స్థలం మార్చుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఒకే ఇంటి నెంబర్ తో ఒక్కటి కంటే ఎక్కువ ఇండ్లకి అనుమతి ఇవ్వకూడదని, అలాగే గ్రౌండ్ ఫ్లోర్ పై మొదటి అంతస్తులో ఇందిరమ్మ ఇల్లు కి అర్హత లేదని తెలిపారు.ఎంపిడిఓ లు ప్రతి గ్రామంలో సూపర్ చెక్ చేసి నిష్పక్షపాతంగా అనర్హులను గుర్తించాలని సూచించారు..బేస్ లెవల్, గోడలు నిర్మించాక , స్లాబ్ పూర్తి, మొత్తం ఇల్లు పూర్తి ఇలా 4 విడుతలలో లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.మహిళా సాధికారత పెంచుటకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రతి మండలం లో రెండు ఇటుకలు తయారీ కేంద్రాలను, రెండు సెంట్రింగ్ సామాగ్రి యూనిట్లను ఏర్పాటు చేయాలని వాటిని ఉపయోగించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించేలా కృషి చేయాలని తెలిపారు.జిల్లా లో అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయుటకు అలాగే మౌళిక కావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు పంపాలని, వెంటనే నిధులు మంజూరు చేయటం జరుగుతుందని తదుపరి అధికారు తో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేసి లబ్ధిదారులకి అందించెవిదంగా సిద్ధంచెయాలని సూచించారు.తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 మండలాల పరిధిలో గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసామని , అలాగే ఎంపిడిఓ లతో సూపర్ చెక్ చేసి ఎక్కడైనా అనర్హులను గుర్తిస్తే వెంటనే తిరస్కరిస్తామని, మహిళా సాధికారత కొరకు మహిళలచే ఇటుకల తయారీ కేంద్రాలు,సెంట్రింగ్ సామాగ్రి యూనిట్లను ఏర్పాటు చేస్తామని అలాగే ప్రతి ఇంటికి ఇసుక అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ వివి అప్పారావు,హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి,పి ఆర్ ఈఈ వెంకటయ్య, ఆర్ బి డిఈ పవన్, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌజింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ అమల్లో ఉంది

## ఉల్లంగిస్తే కఠిన చర్యలు ఇంచార్జ్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



జిల్లాలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శివరాత్రి పర్వదినం అంటూ ఎవరైనా గ్రామాలలో సాంస్క ృతిక కార్యక్రవ రాలు, రికార్డింగ్ డ్యాన్సులు, పాట కచేరీలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వాడపల్లి ఇంచార్జ్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమ వారం స్థానికంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది కృష్ణ పట్టి ప్రాంతాలలో పర్వదినాలను పురస్కరించుకొని రాజకీయ పార్టీల పేరిట పోటా పోటీగా డ్రామాలు, రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తుంటుండటం ఆనవాయితీగా వస్తుందని ప్రస్తుతం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మహాశివరాత్రి సందర్భంగా వాడపల్లి లో డ్రామాలు నిర్వహిస్తున్నట్లుగా వాల్ పోస్టర్లు, ఫేస్బుక్, వాట్సప్ లలో కొందరు ప్రచారం చేస్తుండటం గమనార్హం.

# దొంగల అరెస్టు.. నిందితుల రిమాండ్

## 97.9 గ్రాముల బంగారం.50 వేల నగదు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర రాజు

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



ఉమ్మడి నల్గొండ జిల్లా సహా... ఏపీలోని గురజాల, రెంటచింతల ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతులైన మోస్ట్ వాంటెడ్ అంతరాష్ట్ర దొంగలను సోమవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. టూ టౌన్ సీఐ, నాగార్జున, రూరల్ సీఐ వీరబాబు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంతరాష్ట్ర దొంగలుగా ఉన్న దంపతులపై నమోదు చేసిన కేసుల వివరాలను వెల్లడించారు. గౌరవ డీఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో ... దొంగలను పట్టుకుని నిఘా పెంచినట్టు తెలిపారు. ఈ క్రమంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కు చెందిన....వేముల కోటేష్ పై 2010 నుంచి 2024 మార్చి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని సుమారు 20 పోలీస్ స్టేషన్లతో పాటు ఏపీలోని గురజాల, రెంటచింతల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మిర్యాలగూడ రూరల్, టూటౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధి చెందిన కేసులలో 2024 మార్చిలో కోటేష్, కృష్ణవేణి దంపతులను అరెస్ట్ రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. అయితే అదే ఏడాది జూలై నెలలో జైలు నుంచి విడుదలై కొద్ది రోజులపాటు కూలి పనులకు వెళ్లినప్పటికీ... వచ్చే సంపాదన సరిపోక రైళ్లలో బస్సులలో తిరుగుతూ మళ్లీ దంపతులు దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. జైలు నుంచి విడుదల అయ్యాక ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో ... మిర్యాలగూడ, హాలియా, నకిరేకల్, దేవరకొండ, డిండి, హుజూర్ నగర్ ప్రాంతాల్లో పట్టపగలే తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేసినట్టు చెప్పారు. సదరు కోటేష్ రెక్కీ చేసి భార్యను ... స్థానికుల రాకను గమనించే విధంగా భార్యను కాపాలాగ పెట్టి ... కోటేష్ ఇంట్లోకి దొంగతనాలు చేసినట్టు చెప్పారు. కోటేష్ పై 37, కృష్ణవేణి పై 10 కేసులు ఉన్నట్లు చెప్పారు. నిందితుల నుంచి 97.9 గ్రాముల బంగారం, 50 వేల నగదు.ఐటెల్ స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్, రూరల్ సీఐ నాగార్జున, వీర బాబు, ఎస్ఐ లు రాంబాబు, ఏఎస్ఐ పి. వెంకటేశ్వర్లు, పీసీలు ఎండి. అక్బర్, ఎం. రామకృష్ణ ను డీఎస్పీ అభినందించారు.

# బహుళ ఏకాదశి సందర్భంగా సహస్రనామ ఫలపుష్పార్చన

*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీశాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనృసింహస్వామి వేణుగోపాల స్వామి దేవస్థానం లో సోమవారం స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు.సుప్రభాత సేవ , నిత్య ఆరాదన, పూజల అనంతరం ... పూర్వాషాడ నక్షత్రం సంధర్భంగా క్షేత్ర పాలకుడైన ప్రసన్నాంజనేయునికి ,లక్ష్మీనృసింహస్వామి వార్లకు పంచామృత అభిషేకాలు భక్తి ప్రవక్తులతో నిర్వహించారు.బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి సహస్రనామ ఫలపుష్పార్చన శాస్రోక్తంగా నిర్వహించారు.వివిధ ఫలరసాలు,పంచామృతాలు,సుగంధ ద్రవ్యములతో శ్రీస్వామి,అమ్మవార్లను అభిషేకించారు.ఈపూజా కార్యక్రమాలు గరికపాటి వెంకటకనకశాస్త్రి, బాలాత్రిపురసుందరి,మంచికంటి కృష్ణచైతన్య,వీణ,కంకిపాటి శ్రీనివాసంావు,నాగమణి,ఫణికుమార్,సుధామాధురి, జ ానకి లక్ష్మీలు జరిపించారు.తదుపరి భక్తులకు స్వామివారి దర్శనం,తీర్థప్రసాదాలు అందజేశారు. పూజాకార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు ,ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, యరగాని గోపాలం. యరగాని రామస్వామిగౌడ్. యరగాని పూర్ణ, మాడుగుల కనకయ్య. కేశరాజు వెంకటేశ్వర్లు. గడ్డం సత్యనారాయణ, యరగాని వెంకటేశ్వర్లు. బాలబోయిన వెంకన్న. చెవుగాని రవి. రెబ్బ శ్రీనివాస్. నరసయ్య. మామిడి హుస్సేన్. నర్సిరెడ్డి. ముడుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, ఎలమంచమ్మ. సక్కుబాయమ్మ. లక్ష్మి, రాధమ్మ. పద్మ. ,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మహనీయుడు.

*ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

బంజారాలతో పాటు అన్ని కులాలకు మంచి బోధనలు చేసి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సంతు సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ బలరాం నాయక్ కొనియాడారు. సోమవారం పట్టణంలోని జెకె కాలనీ గ్రౌండ్ లో సేవాలాల్ 286వ, జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి సేవాలాల్ అన్నారు. కొండలు, కోనలపై ఉన్న వారిని విద్య, వైద్యం, సామాజిక, రాజకీయ రంగాలలో ఎదగాలని తపించిన వ్యక్తి సేవాలాల్ అన్నారు, అదేవిధంగా లంబాడాలకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉద్యోగాలు రావాలంటే ఎనిమిదో షెడ్యూల్లో కలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరమన్నారు. రానున్న తరానికి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసే విధంగా పెద్దలు నేర్పాలన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు.

# ఒకరు మృతి.

## మరొకరి పరిస్థితి విషమం మృతిపై అనుమానం

## వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీసులకు భార్య ఫిర్యాదు

*మిర్యాలగూడ. ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

రాత్రి మద్యం సేవించిన మిత్రులలో రక్తపు వాంతులతో ఒకరు మృతి చెందగా... మరొకరు కొన ఊపిరి తో పట్టణం లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనుమానాస్పద సంఘటన మిర్యాలగూడ పట్టణంలో సోమవారం వెలుగు చూసింది.... భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ భార్య వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని వినోబా నగర్ కు చెందిన కోడి రెక్క సంపత్ కుమార్ (32) ప్రైవేట్ సంస్థలో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ గా పని చేస్తుంటాడు. ఆదివారం రాత్రి అతని మిత్రులైన ఆర్ఎంపీ ఎండి గౌస్ అలీ, యశ్వంత్, గురజాల బాలరాజు, పొదిల అన్వేష్ లు కలిసి ముత్తిరెడ్డి కుంటలోని ఓ బెల్ట్ షాపులో మద్యం సేవించినట్టు తెలిపారు. అనంతరం కోడి రెక్క సంపత్, గౌస్ అలీలు అర్ధరాత్రి విపరీతంగా రక్తపు వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు తొలుత మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి,ఆపైన మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆస్పత్రి లలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ కోడి రెక్క సంపత్ మృతి చెందగా, గౌస్ అలీ అపోలో ఆస్పత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. కాగా సంపత్ కుమార్ మృతి పై భార్య రమ్య పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సంపత్ భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# గుమ్మడిని విమర్శించడం అర్ధరహితం

*ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:*

నియోజకవర్గ అభివృద్ధికి తన జీవితాన్నంత ధారబోసిన మచ్చలేని నాయకుడు గుమ్మడి నరసయ్యను కాంగ్రెస్ పార్టీ చోటామోటా నాయకులు విమర్శించడం అర్థరహితమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, యాకూబ్ షావలి అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించడంతోపాటు పాఠశాలల నిర్మాణం చేశారన్నారు. కుంటలు, పోయించారన్నారు. గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయించి వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వేలాది ఎకరాల పోడు భూములు గుమ్మడి నరసయ్య అండదండలతోనే ఏజెన్సీ ప్రజలు సాధించుకున్నారన్నారు. ఇల్లందులో బొగ్గు భావులు మూతపడడానికి, కార్మికుల తగ్గిపోవడానికి నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు తీసుకొచ్చిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు కారణం కాదా అని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం అగ్ర పక్షాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఇల్లందు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి, మూడు జిల్లాల్లో కలుపుతుంటే నాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో ఎక్కడో దూరంగా ఉన్న కామేపల్లి మండలాన్ని ఇల్లందులో కలిపి పక్కనే ఉన్న కారేపల్లి మండలాన్ని వైరాలో, గుండాల మండలాన్ని పినపాక లో కలిపారు అన్నారు. ఆ విధంగా కుట్రలు కుతంత్రాలుతో గుమ్మడి నరసయ్యను ఓడించారని తెలిపారు. ఇల్లందుతో పోలిస్తే అనేక ఎస్ టి నియోజకవర్గాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న విషయం తెలుస్తుందన్నారు ,




# ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మానవ జీవితంలో ప్రధానమైన విద్యార్థి దశలోని నా జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని అం దుక నుగుణంగా సమ య ంపాలన పాటించి ప్రణాళిక బద్ధంగా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల విద్యాధికారి రమావత రవి నాయక్ అన్నారు. మండలంలోని బాబు సాయి పేట ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్వ పరిపాలన దినోత్స వంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చరవాణి కి దూరంగా ఉంటూ విద్యతోపాటు, తమ అభిరుచులకు అనుగుణంగా ఉన్న అం శాలలో అవసరమైన మె లుకువలను నేర్చుకొని క్రమశిక్షణ, పట్టుదల ను అలవర్చుకోవాలన్నారు. తద్వారా జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు మూడో స్థానంలో ఉన్న గురువు గౌరవాన్ని సమాజంలో ఇనుమడింప చేయాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా మారి చక్కటి వేషధారణ అభినయంతో తమ ప్రతిభ పాటవాల ని ప్రదర్శించి పలువురి మన్నన లను పొందారు. అనంతరం వారిని అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పోజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు కళ్యాణి, లత తదితరులున్నారు.

# యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

*త్రిపురారం. ప్రభాతవార్త*

: గ్రామీణ ప్రాంతాలను యువత తమ అభిరుచులకు అనుగుణమైన క్రీడాంశాలలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో సోమవారం సమ్మా న్ కార్యక్రమంలో యువతకు వాలీబాల్, క్రికెట్, కిట్లతోపాటు ఎల్ఈడి లైట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ సంబంధాలతో పాటు శారీరక దారుఢ్యా న్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం ఆయనను యువత పూలమాల లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సర్పంచులు కల గాని శ్రవణ్, నడ్డి లింగయ్య యాదవ్, బుర్రి రాంరెడ్డి, సోమయ్య,సంతోష్, సూరయ్య నాగాచారి, భాస్కర్ రెడ్డి, సైదాచారి వెంకన్న తదితరులున్నారు. బాది త కుటుంబానికి పరామర్శ.... మండలంలోని బాబు సాయి పేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు బొజ్జ సైదులు సోమవారం మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సి రెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్ కుమార్, గోపగాని మట్టయ్య,దున్న శ్రీనివాస్, కొండేటి లక్ష్మయ్య అవి రెండ్ల రమేష్ , వెంకన్న తదితరులున్నారు

# గుర్తుతెలియని లారీ ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారు హర్యానా దాబా వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని లారీ ఢీకొని శంకరశెట్టి వెంకట చంద్రశేఖర రావు (38 ) మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు,స్థానికుల వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ చెందిన లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న మృతుడు చంద్రశేఖర రావు తన మోటార్ సైకిల్ పై ఇంటి నుండి దామరచర్ల మండల కేంద్రం వైపు వస్తుండగా, ఆంధ్ర నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న గుర్తుతెలియని కంటైనర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ చంద్రశేఖర్ బైకును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో కిందపడిపోగా అతనిపైనుండి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పి.హరినాథ్ తెలిపారు.




# బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*

ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా ల టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డికి ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పార్టీ ఎన్నికల ప్రభరి రంగరాజు రుక్మారావు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో 156 వ పోలింగ్ బూత్ పరిశీలన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి పార్టీ అభ్యర్థిని



గెలిపించాలని పట్టణ అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్ తోపాటు స్థానిక నాయకులతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో టీచర్ల సమ స్యలు పరిష్కరించబడాలంటే అది బిజెపి బలపరిచిన అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో కొండా హరీష్ గౌడ్, ఇంటి రవి, గుండా గోపి, లక్ష్మణ్, కంటు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# నిబంధనలు పాటించనిచిల్లేపల్లి టోల్ గేటు ను ఎత్తివేయాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

నిబంధనలు పాటించనినేరేడుచర్ల మండలంలో ని చిల్లేపల్లి వద్ద ఉన్న టోల్ గేటును ఎత్తివేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ అధికారులు టోల్గేట్ ఏర్పాటు చేయవలసిన ప్రదేశంలో కాకుండా చిల్లేపల్లి సమీపంలో ఏర్పాటు చేశారని ఆరోపించారు, టోల్ గేట్ వద్ద ఉండాల్సిన నిబంధనలు పాటించలేదని తాగెందుకు మంచినీరు ఏర్పాటు చేయాలని, రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని ప్రయాణికుల వాహనాలకు డీజీలు అయిపోతే డీజిల్ సౌకర్యం కల్పించాలని డీజిల్ అయిపోయిన వాహనాలను పక్కకు జరిపేందుకు త్రో వెహికల్స్ ఉంచాలని ఇంకా అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సినప్పటికీ ఇలాంటి సౌకర్యాలు



కల్పించకుండా టోల్ గేటుకు అనుమతి ఇచ్చారని, 20 కిలోమీటర్ల వరకు ప్రయాణికులకు ఉచిత సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ సిపిఐ నాయకులు గోర్నుగతం శ్రీను ఆకారపు జానకి రాములు ఎస్ కే భాష తదితరులు పాల్గొన్నారు

# సోమప్పలోమహాశివరాత్రిమహోత్సవాలు ప్రారంభం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోనిశ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మహాశివరాత్రి ఉత ్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ చిత్త నూరి సత్యనారాయణ ధ్వ జారోహణ చేసి ప్రారంభించారు, ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సుప్రభాతం, పూర్వక రుద్రాభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం, ద్వజారోహణ, రుద్ర హోమం పూజా కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య డైరెక్టర్లు పెండెం సైదులు పగిడిమర్రి సోములు మాలోత్ బాలామణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులుబెల్లంకొండ నరసింహ రావు రహీం ప్రవీణ్ అజయ్ కృష్ణారావు పెండెం సైదులు సొందు అబ్బాసు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# మేళ్లచెరువు శివాలయంలో భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

మేళ్లచెరువులోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఏకాదశి సందర్భంగా మహాన్యాస పూర్వకరుద్రాభిషేకము,బిల్వార్చనలు, హారతులు, దైవ నామ స్మరణ భజన, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాగం రెడ్డి శంబిరెడ్డి,గుజ్జులకొండారెడ్డి, కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, కొండారెడ్డి, నరసింహారెడ్డి, ధర్మకర్తలు జాతర కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మేళ్లచెరువు జాతరలో అన్న ప్రసాద వితరణను సద్వినియోగం చేసుకోండి

*మేళ్లచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

మేళ్లచెరువులోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాల సందర్భంగాఫిబ్రవరి26 నుండి మార్చి 2 వరకు ఐదు రోజులపాటు నిర్వహించే అన్న ప్రసాద వితరణను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ చాగం రెడ్డి శంబిరెడ్డికోరారు, సోమవారం స్థానిక ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు హాజరయ్యేలక్షలాదిమంది భక్తులకు ఆలయ సమీపంలోని టీటీడీ కళ్యాణం మండపంలో ఐదు రోజులపాటు నిర్విరామంగా అన్నప్రసాధన వితరణ చేయడానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు భక్తులు స్వీకరించాలని కోరారు, ఆలయ అభివృద్ధికి జాతర ఏర్పాట్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక కోటి రూపాయలు విడుదల చేసిన నిధుల నుండి అన్నప్రసాద వితరణకు జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ 25 లక్షల రూపాయలు కేటాయించారని, నిధులు మంజూరు చేయించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు, జాతర సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించే కబడ్డీ పోటీలలో క్రీడాకారులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు జాతర కమిటీ సభ్యులు ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు

# అలరించిన స్పందన నాట్య కళామండలి పాటల పోటీలు భారీగా పాల్గొన్న కళాకారులు

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలో ప్రజా భవన్ ( టౌన్ హాల్ )లో స్పందన కళామండలి వారి ఆధ్వర్యంలో దివంగత గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం, శివరాత్రి పండుగ పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాటల పోటీల లో గాయని గాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాటల పోటీలు ఆహుతులను అలరించాయి. ఈ పోటీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కళాకారులు గాయకులు పాల్గొని తమ ప్రావీణ్యాన్ని చాటారు. నిర్వాహకులు స్పందన నాట్య కళామండలి అద్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ ఈ పాటల పోటీలలో ఉభయ రాష్ట్రాల నుంచి 90 మంది గాయకులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో విజేత లైన మొదటి బహుమతి కె ఎమ్ నాయుడు(వైజాగ్) రూ.10,000, రెండవ బహుమతి జి రాజ్ కుమార్ (చిలకలూరిపేట) కు రూ.8,000, మూడవ బహుమతి రాజు (తణుకు) కు రూ.6,000, అలాగే నాల్గవ బహుమతి చేబ్రోలు శ్రీనివాస చారీ (నాగర్జున సాగర్) కు రూ.4000, ఎమ్.మాధవీ (విజయవాడ) కు,ఐదవ బహుమతి కింద రూ.2000, అంతేకాకుండా 5 గురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ తోపాటు 12 ప్రత్యేక బహుమతులు పోటీలలో పాల్గొన్న వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు.స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, కీత మల్లికార్జున్, కళాకారుడు పుల్లయ్య, గోపు చలీనమ్మ, ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్, గోపనబోయిన వేంకటే శ్వర్లు, ములకలపల్లి సీతయ్య, చిమట సైదులు, రౌత్ వేంకటే శ్వర్లు, కోలశ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాద శ్రీనివాస్, యరగాని గోపాలం, కళాకారులు, స్థానిక ప్రజలు, కళాభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :*



విద్యార్థులను చిన్ననాటి నుండే క్రీడల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సఎిించాలని ఎస్సై జి.ముత్తయ్య అన్నారు. ఎ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సోమవారం నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి శారీరక వ్యాయామం అవసరమని దాని ద్వారా శారీరక మానసిక ఉల్లాసంగా ఎదగొచ్చని అన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేశారు. అలాగే విద్యార్థులతో కలిసి ఎస్సై క్రీడాజ్యోతిని వెలిగించారు. విద్యార్థులకు జరిగిన పలు క్రీడల్లో ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, డీన్ ప్రేమ్ సాగర్, ఇన్చార్జిలు సంధ్య, నాగకన్య, ఉపాధ్యాయునిలు మమత, నాగమల్లేశ్వరి, సునీత, నందిని, లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన.

*మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

కేంద్ర గనులు మంత్రిత్వ శాఖఆదేశానుసారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ నిర్మూలనపై 7 డిసెంబర్ 2024 నుండి 23 ఫిబ్రవరి 23 వరకు 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా సాగర్ సిమెంట్ లిమిటెడ్ మఠంపల్లి వారు ఎస్సీఎల్ వర్కర్స్ కాలనీ యందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కె శ్రీలక్ష్మి క్షయ వ్యాధి లక్షణాలు వ్యాధి వ్యాప్తికి గల కారణాలు నివారణ చర్యలను వివరించారు అనంతరం కాలనీ వాసులచే నిక్షయ ప్రతిజ్ఞ చేయించారు మరియు క్షయ వ్యాధిపై నినాదాలతో గ్రామ కాలనీ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పరిశ్రమ ప్రతినిధులు వి సుబ్రహ్మణ్యం ఏవిపి మైండ్స్ ఎం హేమంత్ కుమార్ డీజీఎం హెచ్ ఆర్ మరియు కార్మికులు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీగా బిజెపి గెలిపిస్తే టీచర్ల సమస్యలకు పరిష్కారం

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త*

: ఈనెల 27న జరిగే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపిస్తేనే టీచర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయ కులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం సాయం త్రం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలో ఓటు హక్కు ఉన్న టీచర్ల ఇంటికి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న టీచర్ సమస్యల పరిష్కారానికి పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారుటీచర్స్ సంఘం నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి అగ్నిగుండాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం తెల్లవారుజామున అగ్ని గుండాల మహోత్సవం వైభవంగా జరిగింది. అగ్నిగుండం పై నడిచేందుకు భక్తజనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. డమరుక చప్పుళ్ళు మోగుతుండగా అగ్నిగుండాల మహోత్సవం అధ్యంతం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. తొలత కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండం వేదిక వద్దకు ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలు భక్తుల లింగ బసవేశ్వర స్వామి నామస్మరణ మధ్య పర్వత వాహన సేవతో తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం అనాదిగా వస్తున్న ఆచారం మేరకు వేకువ జామున స్వామి వారిని దేవాలయం నుండి అగ్నిగుండంలో ప్రవేశించుట కార్యక్రమం అర్చక బృందం ఝుర్పుల రాంసింగ్, పుణ్యాసింగ్ లు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి విమాన రథోత్సవం రథోత్సవమునకు ఎదురుగా ప్రభ ఊరేగింపు కనులవిందుగా నిర్వహించారు. స్వామివారి చక్రవర్తి, అవబృత స్నానం తదుపరి స్వామి వారు ఆలయ ప్రవేశం చేశారు. ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆర్కెస్ట్రా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో జి. నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆల్వ గోపాల్ రెడ్డి, ఆలేటి బలరాం, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత, పూజారి యలమంచి రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించాలి

## జిల్లా విద్యాధికారి సత్యనారాయణ

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారు సుమారు 15 లక్షల వ్యయం తో ఏర్పాటు చేసిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, అండ్ మాథమాటిక్స్ ల్యాబ్ ఇన్నోవేషన్ అండ్ లెర్నింగ్ సెంటర్ ను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. ఇందిరా ప్రేమజ్యోతి అధ్యక్షత న జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రయోగశాల లో ఉన్న పరికరాలు ఉపయోగించి టీచర్లు విద్యార్థులకు ప్రయోగ నైపుణ్యాలను నేర్పించాలని కోరారు. ఈ ప్రయోగశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రయోగశాలలో ఉన్న పరికరాలు ప్రొజెక్టర్లు త్రీడీ ప్రింటర్ ల్యాప్టాప్ మైక్రోస్కోప్ తో పాటు వివిధ రకాలైన స్పేస్ సెంటర్ పరికరాలు గణితం ఫిజికల్ సైన్స్ భౌతిక రసాయన శాస్త్ర జీవశాస్త్ర మోడల్స్ ఇతర పరికరాలను పరిశీలించి వాటి యొక్క పని విధానాన్ని పిల్లల చేత అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. రమేష్ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారి జే. శ్రీనివాస్, మండల విద్యాధికారి సురేష్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కె. విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, అమెరికన్ ఇండియా ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ మాలిక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. రమేష్, ప్రతినిధులు షేన్, స్వాతి విద్యార్థిని, విద్యార్థులు హాజరైనారు.

## పెండింగ్ సిఎంఆర్ తక్షణమే ఎగుమతి చేయాలి

*భువనగిరి ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



జిల్లాలో పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ ను తక్షణమే ఎగుమతి చేయాలని యాదాద్రి భువనగిరి కలెక్టరు (పౌరసరఫరాల) వీరారెడ్డి అన్నారు సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించినారు. . రబీ 202324 సి ఎం ఆర్ డెలివరీ బియ్యం 85 శాతం పూర్తి చేసినారని,మిగిలిన 15 శాతంమార్చి17.లోగా పూర్తి చేయాలని, లేనియెడల 25 శాతం జరిమానా విధించబడునని ఆదేశించినారు. జిల్లాకు కేటాయించిన 1000 టన్నుల బియ్యం ఫిలిప్పీన్స్ దేశానికి 5 శాతం నూకతో సరఫరా ను ఈ నెల 28. లోపు పూర్తి చేయాలని ఆదేశించినారు. 1250 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 10 శాతం నాన్ ఎఫ్ ఆర్ కె బ్రోకెన్ రైస్ ఎఫ్ సి ఐ కి మార్చి 5 లోగా అందజేయాలని సూచించారు.ఖరీఫ్ 202425 పంటకాలపు బ్యాంక్ గ్యారెంటీలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కె.వనజాత, సహాయ పౌరసరఫరాల అధికారి రోజారాణి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు హరికృష్ణ, ఉప తహశీల్దారు (పౌరసరఫరాలు), జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు మార్తా వెంకటేశం , ఇతర మిల్లర్లు పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

పంటలు ఎండి పోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో చిక్కిరి రవి అనే రైతు వరి పొలాన్ని సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ రైతు తాను 7 ఎకరాలు వరి నాటేస్తే బోరులో నీళ్ల అడుగంటి పోవడంతో వరి చేనుకు నీళ్లు అందక పోవడంతో 3 ఎకరాల వరి పంట ఎండిపోయిందన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశారని తీరా పైరుకు నీరు లేక ఎండి పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రతి గ్రామంలో ఎండిన పంటలను అంచనా వేసి ఎకరానికి రూ.25000 వేల రూపాయల నష్ట పరిహారం తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.చేతికొచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోవడంతో పంటను పశువుల, గొర్రెలకు ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నీళ్లు లేక రైతులకు తీవ్రమైన నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.రైతు భరోసా డబ్బులు సకాలంలో ఇవ్వక రైతులు ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే సమయానికి వరి పంట ఎండిపోయిందని రైతులు వాపోయారు. అలాగే కొన్ని రోజుల్లో వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సంఘపాక మారయ్య, ఏపూరి బుగ్గ రాములు, మల్లెల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన 125 నెంబర్ పోలింగ్ సెంటర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అఖండ జ్యోతి యాత్రను విజయవంతం చేయాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



శ్రీమీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి 31వ అఖండ జ్యోతి యాత్రను విజయవంతం చేయాలని అఖండ జ్యోతి యాత్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కోరారు. మండలంలోని కొండమడుగులో సోమవారం అఖండ జ్యోతి యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న హైదరాబాదులో జ్యోతి యాత్ర ప్రారంభమై ఉప్పల్ ఘట్కేసర్ ఔషపూర్ మీదుగా ఈ నెల 28న బీబీనగర్ కు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం కొండమడుగు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే కళ్యాణ మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, బండమీది జంగయ్య గౌడ్, బండారు ఆగమయ్యగౌడ్, కనక బోయిన రాజ మల్లేష్, లింగారెడ్డి,దొడ్డి జంగయ్య, యర్కల శ్రీనివాస్ గౌడ్, జగిని అంజి, మీసాల నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

*మోత్కూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షునిగా నిమ్మనగోటి జోజిని నియమించిన సందర్భంగా మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పొడిచేడు మాజీ సర్పంచ్ పేలపూడి మధు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పేలపూడి సత్యనారాయణ అడ్డగూడూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ జోసఫ్ సోమవారం ఘనంగా సన్మానించారు



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఫిబ్రవరి 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.




## డంప్ యార్డు నుండి వచ్చే దుమ్ము,పొగ నియంత్రణకు చర్యలు

**బయో మైనింగ్ బలోపేతం చేసి స్థానికులకు హాని కలుగకుండా చర్యలు......**

**డంప్ యార్డుకు చెత్త తగ్గింపే లక్ష్యం గా 6 బయో కంపోస్టు యూనిట్ ల ఏర్పాటు**

**డంప్ యార్డును క్షేత్రస్థాయిలో సందర్శించిన మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

డంప్ యార్డు నుండి వచ్చే పొగ నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. రాంపూర్ లో ఉన్న డంప్ యార్డును సోమవారం మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ లోని సిర్సపల్లిలో 9 మ్యూన్సీపాలిటీల చెత్త సేకరణకు ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించడంపై ఆయనకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ డంప్ యార్డు వల్ల స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఇందుకోసం డంప్ యార్డు చుట్టూ ఎత్తుగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పాటు 10 ఫీట్ల మేరకు ప్లాంటేషన్ చేపట్టడం డంప్ యార్డు మధ్యలో రోడ్డు ఏర్పాటు చేస్తామని బయో మిథనైజేషన్ ప్రక్రియ ద్వారా వచ్చే ఎండ్ ప్రొడక్ట్స్ (అంత్య ఉత్పన్నాలు) ను వెంటనే అక్కడ నుంచి తరలించడం, ఇప్పటికే అక్కడ పేరుకు పోయి ఉన్న గార్బేజ్ ను కొత్తగా రెండు బయో మిథనైజేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేసి అక్కడికి తరలించడంతో పాటు ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయడం, 4 బోర్ వెల్స్ ఏర్పాటు చేసి పొగరాకుండా ఉండడానికి వీలుగా 3 వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి, ఎప్పటికపుడు నీటిని చల్లుతూ పొగ, దుమ్ము , ధూళి రాకుండా చూడాలని డంప్ యార్డుకు చెత్తను తరలించే డ్రైవర్ ల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని, డంప్ యార్డు ఆవరణలో ఔషధ మొక్కలను నాటడం, ప్రస్తుతం ఇక్కడ పనిచేయకుండా ఉన్న హిటాచి మిషన్ కు వెంటనే మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని, డంప్ యార్డులో రూ.4 కోట్ల వ్యయంతో యంత్రాలు ఏర్పాటు చేసి బయో మైనింగ్ ను బలోపేతం చేస్తూ చెత్త తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు ప్రతి రోజు నగరం నుండి డంప్ యార్డుకు వచ్చే చెత్తను తగ్గించడానికి నగర వ్యాప్తంగా 510 టన్నుల సామర్థ్యం గల 6 బయో కంపోస్టు యూనిట్ లతో పాటు, పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్, బాలసముద్రం ప్రాంతాల్లో ఏర్పాటు చేసి డిసెంట్రలైజ్ గా ఎరువును తయారు చేస్తున్నామని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా వ్యాప్తంగా లక్ష్మీపురం మార్కెట్, బాలసముద్రం (ఎల్ఐసి) మార్కెట్, కాజీపేట మార్కెట్ ప్రాంతాలలో బయో మిథనైజేషన్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి మార్కెట్ వ్యర్థాలు ఆహార వ్యర్థాలు బయటకు వెళ్లకుండా అక్కడే గ్యాస్ ను ఉత్పత్తి చేస్తున్నామనీ అన్నారు. ప్రతి వార్డుకు ఒక డిసెంట్రల్ విండ్రో కంపోస్టు యూనిట్ ను ఏర్పాటు చేసి అక్కడే చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించి చెత్త డంప్ యార్డుకు చేరకుండా చర్యలు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికే మద్దతు: జేఏసీ

భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే జేఏసీ మద్దతిస్తుందని తెలిపారు. సోమవారం రోజున మండల జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల జేఏసీ అధ్యక్షులు డ్యాగుల సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి కుల గణ చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్లు స్థానిక ఎలక్షన్ లో కల్పిస్తూ ఎస్సి వర్గీకరణ ప్రకటించడం హర్ష నియం అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టి జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ మద్దతు కోరడంతో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులు మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మగౌరవం కోసం నర్సిరెడ్డి ని గెలిపించండి

ఇల్లందు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

వరంగల్ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఎస్ యుటిఎఫ్, టి పి టి ఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరం నిలబెట్టాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి విజ్ఞప్తి చేశారు. మండలంలోని సుభాష్ నగర్ వద్దనున్న బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## రామప్పలో పకడ్బందీ ఏర్పాట్లుజిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలిజిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో కొలువు దీరిన రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం సాయంత్రం రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డివో వెంకటేష్, డిఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

ఫిబ్రవరి 24, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు, తదితరులు పాల్గొన్నారు



# కేసిఆర్ సంక్షేమ పథకాలకే ప్రజా ఆదరణ

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజా ఆదరణ పొందాయని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందరన్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేసిఆర్ ఆలోచనలో ఉన్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజల కోరిక మేరకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను బజారు పాలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వంకు దక్కిందన్నారు. కృష్ణా బేసిన్ నుంచి మన వాటాన్ని మనకు ఇవ్వకుండా అదనంగా నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా కృష్ణా బోర్డును ప్రశ్నించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఆంధ్రా తొత్తులుగా పనిచేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి 12 మంది సలహాదారులు ఉండగా అందులో 8 మంది ఆంధ్రా పాలకుల తొత్తులను నియమించుకున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడి శిష్యులే మంత్రివర్గంలో ఉన్నారన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో వచ్చిన ఎన్నికల ద్వారానే మునుగోడు అభివృద్ధి చెందిందని అనడం ఒట్టి అబద్ధమని, ఆ నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన నిధులేనని గుర్తుంచుకోవాలన్నారు. మంత్రి పదవి కోసం ఊరుకులాట తప్ప మునుగోడు ప్రజలకు ఏడాది కాలంలో చేసింది ఏమి లేదన్నారు. మంత్రి పదవి రాకపోతే రాజగోపాల్‌రెడ్డి కంత్రిగా మారుతాడని ఆయన ధ్వజమెత్తుతారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో ఇంటింటికి నీటిని అందించామని, పూర్తి స్థాయిలో వేసవి రాకముందే తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పక్షాన ఉన్నారని, ప్రజా సంక్షేమాలకే నిరంతరం పాటుపడతామన్నారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందించిన తాడూరి శిరీష పరమేష్‌ను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు తోర్పునూరి నరసింహా, మాజీ సర్పంచు దయాకరాచారి, ఊడుగు మల్లేశంగౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం యాదవ్, చిన్నం బాలరాజు తదితరులున్నారు.




# గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంక్ సేవలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకు సేవలను గ్రామ స్థాయిలో అందిస్తున్నట్టు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రశాంత్ కుమార్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు, రైతులు నేరుగా బ్యాంకుకు రావాల్సిన అవసరం లేకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ అప్ ద్వారా రికవరీ డిపాజిట్, పిక్సెడ్ డిపాజిట్లు మీరు కోరుకున్న వ్యవధికి చేసుకోవచ్చని తెలిపారు. దీంతో బ్యాంకు సేవలను ఎక్కడనైనా వినియోగించుకోవచ్చు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రాచకొండను సందర్శించిన డిసిపి రాజేష్ చంద్ర

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల పరిధిలోని రాచకొండను సోమవారం భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర సోమవారం పర్యటించారు. రాచకొండలోని ఉర్సును, స్వయంభుగా వెలసిన శివలింగాన్ని సందర్శించారు. ఎంతో చరిత్ర కలిగిన రాచకొండలో మహా శివరాత్రి ఉత్సవాలు, ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కుల, మతాలకు అతీతంగా ఒకేరోజు ఒకే ప్రాంతంలో ఉర్సు, మహా శివరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉర్సు, శివలింగాలకు వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా గందం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సరళ మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, రూరల్ సిఐ రాములు, ఎస్ఐ జగన్, నాయకులు రహీం షరీఫ్, ఉప్పల లింగస్వామి, దోనూరి జైపాల్‌రెడ్డి, బిక్షపతి నాయక్, ఏర్పుల సుదర్శన్ తదితరులున్నారు.

# షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

*గుండాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలనియాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సోమవారం ఆయన గుండాల మండలం తుర్కల షాపురం గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభ సమావ్నేశలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు. ప్రసంగించారు. ఈ సమావేశానికి రైతు సంఘం మండల అధ్యక్షులు ఉప్పుల కొమరయ్య అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ ప్రధాన కార్యదర్శి రాజయ్య ,ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కే .హరిచంద్రలు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని, జాతీయ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులు కల్పించాలని,దినసరి కూలీ 600 రూపాయలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని ,రెండు లక్షల కు పైబడిన రుణాలను వడ్డీలు కట్టించుకొని నేటికీ రుణమాఫీ చేయకపోవడం చాలా బాధాకరమని ,నవాబుపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని ,గుండాల మండలంలోని ఎండిన వరి పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఎకరాకు 30 వేల రూపాయలను నష్ట పరిహారంఅందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ,పింఛన్లు,వైద్యం ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నూతన రైతు సంఘం మండల అధ్యక్షులుగా బోయిని బక్కయ్య, ఉపాధ్యక్షులుగా బద్దుల స్వామి ,మండల ప్రధాన కార్యదర్శిగా కొమురయ్యను 9 మంది కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ,సహాయ కార్యదర్శి పడకండి సత్యనారాయణ చారి ,జి వెంకన్న ,కోర్నపెసెఫ్ ,స్వామి ,బిక్షం, బాల నరసయ్య ,ఆంధ్రయ్య,చంద్రయ్య, ఏ ఐ వై ఎఫ్ ప్రధాన కార్యదర్శి బద్దుల శీను తదితరులు పాల్గొన్నారు.

# సన్న దాన్యానికి 500 రూపాయలబోనస్ ఇవ్వాలి

*తుంగతుర్తి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



రైతులు సన్నధాన్యాన్ని అమ్ముకున్న నేటికీ 500 రూపాయలు ప్రభుత్వం బోనస్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని రోడ్డుపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఐకెపి సెంటర్ల లో సన్న ధాన్యం కాంటా వేసి ధాన్యం అమ్ముకొని రెండు నెలలు దాటినా రైతులకు బ్యాంకు ఖాతాలలో బోనస్ జమ చేయక పోవడం విచారకరమన్నారు గత పదనాలుగు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు రైతులకు అన్యాయం చేసిందని అన్నారు.. రైతు భరోసా. రైతు రుణ మాఫీ. పూర్తి చేయలేదని. యాసంగి పంటకు కాలువ చివరి దాకా నిరీవ్వకుండా పంటలు ఎండి పోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం. మండల నాయకులు గుండాగానీ రాములు గౌడ్ మాజీ ఎంపీటీసీ నరేష్. వీరోజీ. కొండగడుపుల నాగయ్య. మహేందర్. భాస్కర్. మట్టిపెల్లి వెంకట్.. జటంగి రవి.. గోపగాని శ్రీనివాస్. ఉప్పుల నాగమల్లు.. మరియు అన్ని గ్రామాలముఖ్య నాయకులు. రైతులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



మండలంలోని కొరటికల్ గ్రామ చివరలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఒక్కసారిగా ఎగిసిన మంటల్లో గడ్డివాములు పూర్తిగా కాళీ బూడిదయ్యాయి. గమనించిన స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. రైస్ మిల్లు వద్ద 10 ఎకరాలలో విస్తరించి ఉన్న గట్టిమలు తగలబడుతూ మంటలు రైస్ మిల్లు వైపు అతివేగంగా వ్యాపిస్తున్నాయని స్థానికులు 100 కి డయల్ చేయగా పోలీస్ సిబ్బంది యాకూబ్ ఖాన్ ,హెడ్ కానిస్టేబుల్ పెట్రోలింగ్ సారథ్యంలో 10 నిమిషాలలో సంఘటన స్థలానికి చేరుకొని గ్రామంలోని వాటర్ ట్యాంకర్ ను సంఘటన స్థలానికి పిలిపించి 10 ఎకరాలలో వ్యాపించిన మంటలను అదుపుచేసి ఆర్పేశారు. పోలీసులు సుమారుగా కోటి రూపాయల విలువ చేసే రైస్ మిల్లును,కట్టేసిన పశువులను మంటల బారి నుండి కాపాడారు. మంటల్లో గడ్డివాములు కాలిపోవడంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మడిపడిగే జస్వంత్ అంత్యక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని జమీలాపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మడిపడిగే అంజి కుమారుడు మడిపడిగే జశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచేలిమి శ్యామ్, కొమ్మిడి సుభాష్ రెడ్డి, ఎరుకల పాండు గౌడ్, గోపాల్ రెడ్డి, మన్నే రాజేశ్వర్,శ్యామ్, మల్లికార్జున్ రెడ్డి, హర్షద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చింతగుట్ట మల్లన్న స్వామి కళ్యాణోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చింతగుట్ట మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కుంభం సాయి కుమార్ దంపతుల ఆధ్వర్యంలో మల్లన్న స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొత్త రాములు ,జింకల ఎల్లేష్ యాదవ్, పెదవుల కిష్టయ్య, నాగాయపల్లి వెంకటేశం, బూరుగు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ దోసపాటి బాలరాజు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను 2011లో కాకినాడ నందు ఒకే దగ్గర అందరూ కలిసి ట్రైనింగ్ చేసుకున్న మిత్రులు పరామర్శించి తమ వంతు చేయూతగా 1,30,000 బాలరాజు చిన్న కూతురు శ్రావణి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రసాద్ రామకృష్ణ స్వామి మురళి తదితరులు పాల్గొన్నారు

## పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

తుర్కపల్లి ,ఫిబ్రవరి 24 ప్రభాతం ం



_పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న ఓటర్ ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై బిజెపి అలుపెరుగని పోరాటం చేసిందని, 317 జీవో కోసం బిజెపి పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు అయినా భయపడకుండా పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శత్రు నాయక్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ప్రబారి కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు జక్కుల వెంకటేష్, ఏడుముల ఆంజనేయులు, దొంకెన రాజు గౌడ్, కందుకూరి చిన్న చలమయ్య, బినారం కనకయ్య, బొట్ల నరసింహ యాదవ్ ,గోనె కృష్ణ, ఆకుల భాస్కర్, పాముల రామచంద్రం, పాముల రవి ,గోగికార్ శ్రీను పాల్గొన్నారు

## టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త




జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో నేడు జరగబోయే టాలెంట్ టెస్ట్ 2025 పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ టాలెంట్ టెస్ట్ సహకరించాలని కోరారు ఈ టాలెంట్ టెస్ట్ మొదటి బహుమతి 3016/ రూపాయలు ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు ప్రతి విద్యార్థికి పాటిస్పేట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ టెస్ట్ ను విఆర్ జూనియర్ కళాశాల నందు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ మైదాం భాస్కర్,ప్రధానకార్యదర్శి మద్దూరు శ్రీకాంత్, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్,శరత్,జుకంటి సంపత్, పడకంటి చంద్ర శేఖర్,జుకంటి కృష్ణ, గుజ్జా ఉదయ్,సునీల్, శ్రీశైలం,రమేష్ గణేష్,సిద్దులు తదితరులు పాల్గొన్నారు

## అతుకుల బొంత... గతుకుల రోడ్డు ప్రమాదకరంగా మండలంలోని ఆర్అండ్బి రహదారులు

రామన్నపేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త



మండలకేంద్రం నుండి జనంపల్లి మీదుగా ఇస్కిళ్ళ, కక్కిరేణి గ్రామాలకు వెళ్ళే ఆర్అండ్బి ప్రధాన రహదారులు మరమ్మత్తులకు నోచుకోక కంకర తేలి, గతుకుల మయంగా మారి ప్రయాణికుల పాలిట ప్రమాదకరంగా తయారైయ్యాయి. సుమారు 15కిలోమీర్ల మేర ఉన్న ఈ రోడ్డు ఆసాంతం గతుకులు, అతుకులతో నిండిపోయి ద్విచక్రవాహనాలు కాని, ఇతర వాహనాలు ఈ రోడ్డు మీదుగా వెళ్ళాలంటే సాహసం చేస్తున్నట్లే లెక్క. పాదచారుల అవస్థలు ఇక చెప్పలనవి కాదు, వాహనాలు వెళ్ళే క్రమంలో వాటి టైర్లకు రాళ్ళు తగిలి ఎగిరివచ్చి పలువురు గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. పలుమార్లు ఆర్అండ్బి సాధారణ నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టినా మారుమూల ప్రాంతాలైన ఈ గ్రామాలకు ఏ అధికారులు వచ్చి చూడరని ధీమాతో ఆ శాఖ సిబ్బంది తూ..తూ మంత్రంగా పనులు జరిపి చేతులు దులుపుకున్నట్లు ఆయా గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల 6లక్షల రూపాయల సాధారణ నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టినా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తే నాసిరకంగా చేపట్టినట్లు కళ్ళకు కట్టినట్లుగా తెలుస్తుంది. మండలకేంద్రంలోని ఆర్అండ్బి కార్యాలయానికి కూతవేటు దూరంలో రోడ్లు గతుకులుగా ఉండటంతో పాటు, జనంపల్లిలోని బాలికల గురుకుల పాఠశాల వద్ద రోడ్డు మరమ్మత్తుకు నోచుకోక ప్రమాదకరంగా తయారైంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు ఈ రహదారిని పరిశీలించి తగిన మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన బోలుగుల యాదయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ తాజా మాజీ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవకాశమొస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తా

రామన్నపేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త



రాబోయే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలిస్తే ఖచ్చితంగా పార్టీ నాయకత్వం, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తానని మాజీ ఎం.పి.టీ.సి, బి.ఆరెస్ నాయకులు సాల్వేరు అశోక్ స్పష్టం చేశారు.సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల వద్దకు వెళ్తానని, గతంలో రామన్నపేట ఎం.పి.టీ.సి,2 గా 5సంవత్సరాలు పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యంగా ఉంటూ చురుకుగా పనిచేసిన అనుభవం తనకుందని ఆయన తెలిపారు. గతంలో ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరువయ్యేలా వారికి తనవంతుగా సహాయ సహకారాలు అదించానని ఈ సందర్భంగా అశోక్ గుర్తు చేశారు. స్థానిక మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం గతంలో నుండి ఇప్పటి వరకూ ప్రజలతో మమేకమై బి.ఆరెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం చేపడ్తున్న అప్రజాస్వామిక పాలనను ప్రజలకు వివరిస్తూ, వారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యపు వైఖరిని ప్రజల ముందు ఎత్తి చూపిస్తామని తెలిపారు. ప్రజలు రోజురోజుకూ కాంగ్రేస్ పార్టీకి దూరమవుతూ బి.ఆరెస్ పార్టీకి దగ్గరవుతున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తన సేవలను గుర్తించి తగిన గుర్తింపును బి.ఆరెస్ పార్టీ నాయకత్వం ఇస్తుందని అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయ త

వలిగొండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



మండలంలోని అరూరు గ్రామానికి చెందిన పోలేపాక ఎట్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు అతని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. సేవాసమితి గౌరవ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, అధ్యక్షులు కసరబోయిన లింగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, ఆవుల సత్యనారాయణ, సంతోష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు కనకాచారి, సుధాకర్, అంజయ్య, రామచంద్రయ్య, ఆనంద్ పాల్గొన్నారు. ఉన్నారు.

## ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

మోత్కూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు సోమవారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఇంటింటికి తిరిగి అధ్యయనం చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని, పెన్షన్ పెంచి అర్హత ఉన్న వాళ్ళందరికీ ఇస్తామని, నూతన రేషన్ కార్డులు ఇస్తామని, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తామని ఇలా అనేక వాగ్దానాలను ఇచ్చి ఎన్నికల్లో గెలిచి సంవత్సరం పూర్తయిన నేటికీ వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు ఎన్నికల్లో గెలవడానికి హామీలు ఇవ్వడం అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని విమర్శించారు. ఇంకా చాలా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించకపోవడం వల్ల వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు కూడా ఇవ్వాలని, పని చూపించాలని కోరారు. వంద రోజులు పనిని రెండువందల రోజులకు పెంచి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం పోరాటం చేస్తామని తెలియజేశారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకనట్ నర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య, నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోర్టు కేసు రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించలేదని డిప్యూటీ తహసిల్దార్ కల్పనకు మెమో జారీ చేశారు. అనంతరం తహసిల్దార్ దేశ నాయక్ తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలన పాటించని అధికారులకు చర్యలు తప్పవని అన్నారు. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ సేవలను వెంటనే



పరిష్కరించాలని అన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట పదార్థాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోవు పరీక్షలపై పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు .అనంతరం మాదాపూర్ గ్రామంలోని పల్లె దావాఖానాలో రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన మహిళలతో ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జరుగుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ప్రైవేట్ హాస్పిటల్ లోకి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఉపయోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## రూల్స్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### కమిషనర్ సుధీర్ బాబు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*



ఈనెల 27న జరగనున్నవరంగల్ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ ఆదేశాల మేరకు భువనగిరి జోన్ పరిధిలో 25 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు, రెస్టారెంట్లు, హోటల్లు, క్లబ్బులు, ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం1968, సెక్షన్ 20, ప్రకారం కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు.రెండు రోజులలో సాధారణ మద్యం షాపులతోపాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## శివరాత్రి జాతరకు... వేళాయే..

*బీబీనగర్, ప్రభాతవార్త:"*

మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ. ఇది శివపార్వతుల వివాహం జరిగే రోజు. ఈరోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. శీతాకాలం ముగింపులో వచ్చే పండుగ శివరాత్రి పండగ"...భక్తుల కొంగుబంగారమై కళ్యాణ శంకరుని ఆలయముగా విరాజిల్లుతున్న మహదేవపురం ఉమామహేశ్వర ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్నలు నిర్మించిన ఉమామహేశ్వర ఆలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను ఉత్సా కమిటీ పూర్తి చేసింది. నేటి







నుండి 28 తేదీ శుక్రవారం వరకు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, ఈవో రుద్ర వెంకటేశం లు తెలిపారు. మంగళవారం ఉదయం గణపతి పూజ, షస్తివాచనం, అంకురార్పణ లతో ఉత్సవాలు ప్రారంభమై 26వ తేదీ బుధవారం రుద్రాభిషేకం, పార్వతి అమ్మవారి అలంకరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు అనంతరం శ్రీ ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి నంది వాహన సేవలు నిర్వహించనున్నారు. 27వ తేదీ గురువారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో సుప్రభాత సేవ, ఎదుర్కోళ్ళు అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వర్ణగిరి దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించనున్నారు. స్వామి వారి గరుడ సేవ నిర్వహించనున్నారు. 28వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున శ్రీ వేణుగోపాలస్వామి దివ్య విమాన రథోత్సవం ఊరేగింపు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా సాంస్క ృతి కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, ఈవో రుద్ర వెంకటేశం, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ దండెం ప్రభాకర్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు దండెం ప్రభాకర్, కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీ. జీ.జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, ఎస్ శ్రీమన్నారాయణ చార్యులు, ఆలయ అర్చకులు జైశ్రీరామ్ సిబ్బంది భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



*మఠంపల్లి. ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ఎనర సింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2,160 మోడల్ కాలనీ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మోడల్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి విపి గౌతమ్

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు త్వరితగతి న పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వి పి గౌతమ్ అన్నారు. సోమవారం హుజూర్ గర్ ఫణిగిరి గట్టు వద్ద హౌజింగ్ కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఎండి వివీ గౌతమ్ మాట్లాడుతూ గట్టు వద్ద పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న 135 బ్లాక్ లలో 2,160 సింగిల్ బెడ్ రూమ్ పునర్ నిర్మాణ పనులు కొన్ని నెలల క్రితం ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు ఇప్పటివరకు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తిచేసి రెండు నెలల్లో లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల ను ఆదేశించారు.తదుపరి హౌజింగ్ కాలనీ మొత్తం కలియతిరిగి , నిర్మాణ పనులు పరిశీలించడం తోపాటు కాలనిలో అంతర్గత రహదారులు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యం , ట్యాంక్స్ (ఎస్ టి పి )లాంటి మౌలిక వసతులు త్వరగా పూర్తిచేయాలని





అధికారులకు, కాంట్రాక్టర్ కు ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వి. శ్రీనివాసులు, హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి, పిడి ధర్మారెడ్డి, ఎ ఈ సాయిరాం రెడ్డి , మున్సిప ల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు